VISALAANDHRA, VIJAYAW DA-4. Photo-976

Regd No. H-203

విశాలాంధ్ర

న పుటి 14 న చిక 2~2] విజయవాడ • 19-12-1964 శనివారం [6 పేజీలు 8 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

	పేటెంటు		పో	ద్వా
వ	31	00	34	00
మాసాలు	15	50	17	00
మూడు మాసాలు	7	75	8	50
మా	2	65	2	90

గాంబియా స్వాతంత్ర్యం బిల్లు

లండన్, డిసెంబరు 17

గాంబియా స్వాతంత్ర్య ప్రకటన బిల్లును బ్రిటిష్ రాణి నేడు ఆమోదించడంతో అది శాసన మయింది. దీని ప్రకారం ఫిబ్రవరి 18 న గాంబియా, స్వాతంత్ర్యం పొందుతుంది.

దక్షిణాఫ్రికాకు మద్దతిస్తున్న బ్రిటన్ అమెరికా చర్యల ఖండన

ఆ దేశాలపై భారత ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కమ్యూనిస్టుపార్టీ సప్తమ మహాసభ తీర్మానం

మహాసభ వేదికనుంచి ప్రసంగిస్తున్న సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడు పొనమరోవ్

మహోజ్వల స్వాతంత్ర్య పోరాటం సాగించుతున్న దక్షిణాఫ్రికా ప్రజలకు జోహార్లు

బొంబాయి, డిసెంబరు 17

దక్షిణాఫ్రికా శ్వేతజాతి ప్రభుత్వానికి బ్రిటన్, అమెరికాలు యిస్తున్న ఆర్థిక, సైనిక సహాయాన్ని ఖండించటంలో సోషలిస్టుదేశాలతోనూ, అభివృద్ధికర ఆసియా - ఆఫ్రికా దేశాలన్నింటితోనూ, భారత దేశం ఐక్యం కావాలని అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ సప్తమ మహాసభ నేడొక తీర్మానంలో భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

నిగ్గుమారిన సామ్రాజ్యవాద దేశాలసహాయ సహకారాలే లేకపోతే, దక్షిణాఫ్రికా ప్రజా ఉద్యమాల కాటికి వెర్వోర్డ్ ప్రభుత్వం ఈ నాటికే వశమం అయి వుండేదని మహాసభ అభినందించిన తీర్మానంలో పేర్కొన్నది.

అమెరికా, బ్రిటన్ దేశాలు దక్షిణాఫ్రికాకు అందిస్తున్న సహాయాన్ని ఆపుచేయవలసిందిగా భారత ప్రభుత్వం ఒత్తిడి తేవాలని మహాసభ కోరింది.

దక్షిణాఫ్రికా ప్రజలు స్వాతంత్ర్యంకోసం సాగిస్తున్న చైతన్యయుతమయిన, సాహసోపేత పోరాటంపట్ల పార్టీ సంఘీభావాన్ని పాలదూతిని కొనార్డతను మహాసభ వ్యక్తపరిచింది. దక్షిణాఫ్రికా ప్రజలు సాగిస్తున్న వీరోచిత పోరాటాన్ని యావత్తు మానవాళి హృదయపూర్వకంగా జలవర్షుతుందని, హర్షించుతుందని మహాసభ తెలిపింది.

దక్షిణాఫ్రికా పాలిష్టు ప్రభుత్వంతో వాణిజ్య, దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకున్న ప్రపంచ దేశం భారతదేశం అయినందుకు కమ్యూనిస్టుపార్టీ గర్విస్తున్నదని తీర్మానంలో పేర్కొన్నది.

ఆసియా - ఆఫ్రికా సంఘీభావ సమితి కార్యకారి సహకారంతో ఢిల్లీలో ఒక కార్యాలయాన్ని నెలకొల్పడానికి దక్షిణాఫ్రికా జాతీయ కాంగ్రెస్ నిర్ణయించినందుకు హర్షం వెలిబుచ్చింది.

స్వతంత్రం పేర తమ శ్వేతజాతిపెత్తనాన్ని కొనసాగింప జూస్తున్న దక్షిణ రొడీషియా శ్వేతజాతి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, స్వాతంత్ర్య కాముక ప్రజలుసాగిస్తున్న ఆందోళనపట్ల మహాసభ మరో తీర్మానంలో తన సంఘీభావాన్ని వ్యక్తంచేసింది.

దక్షిణ రొడీషియా జాతీయ నాయకుల డిమాండ్‌ను వెంటనే అంగీకరించి రొడీషియాలో న్యాయంగా ఎన్నికలు జరిగే టట్లు బ్రిటన్ చర్యలు తీసుకొనేందుకు భారత ప్రభుత్వం ఒత్తిడి తేవాలని మహాసభ కోరింది.

గోవావిముక్తికోసమూ, భారతదేశ ప్రోత్సాహంతోనూ మరింత ఉత్తేజితులయి పోర్చుగీస్ వలసప్రాంతాలలో స్వాతంత్ర్య పోరాటాన్ని సాగిస్తున్న యోధుల్ని అభినందించుతూ మహాసభ తీర్మానించింది.

పోర్చుగీసు వలసల విముక్తికోసం అందోళన చేస్తున్నవారు, భారతరాజధానిలో, కార్యాలయాలు నిర్మాణం చేసుకోవడానికి సకల సౌకర్యాలు కల్గించాలని మహాసభ ప్రభుత్వాన్ని కోరింది.

కమిషన్లలో 2 వ రోజు చర్చలు

అజయ్‌నగర్ (బొంబాయి), డిసెంబరు 17

మహాసభ నాల్గు కమిషన్‌లలో ఈ రోజు కూడా చర్చలు కొనసాగాయి. ఎజెండాలోని ప్రతి ముఖ్యాంశంపైన ఉత్తేజ కరమయిన, తీవ్రమయిన చర్చలు జరిగాయి.

ఇంతవరకు జరిగిన మహాసభలో దేనిలోనూ పాల్గొన నంత ఎక్కువ సంఖ్యలో ప్రతినిధులు చర్చలలో పాల్గొనటం ఒక ముఖ్య

(మిగతా 5 వ పేజీలో)

అమర వీరుల స్థూపానికి పుష్పాంజలి ఘటిస్తున్న శ్రీ డాంగే

గాంధీజీ హత్యపై తిరిగి దర్యాప్తు

ఇటీవల వెల్లడైన విషయాలదృష్ట్యా జరుగుతుందని లోక్‌సభలో శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 18

మహాత్మాగాంధీని హత్య చేయడానికి ముందుగానే కొంతమంది పథకం వేసుకున్నారన్న విషయంపై సత్యాల కోర్కె ననుసరించి ప్రభుత్వం దర్యాప్తు జరుపుతుందని కేంద్ర హోంమంత్రి శ్రీ నందా నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ఈ ప్రతిపాదన గురించి శ్రీ నందా వివరంగా చెప్పలేదు. ఇందుకు సంబంధించిన పూర్తి సత్యాలన్నింటినీ పరిశీలిస్తామని ఆయన అన్నారు.

గాంధీజీ హత్య కేసులో ముద్దాయిలైన గోపాల్‌గోడ్సే, కార్కార్‌ల విడుదలవల్ల వెలువడు సత్యాలు తమ అసమ్మతిని తెలిపారు. వీరి విడుదలకు ముందు మహారాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించనందుకు విమర్శించారు.

దీనికి నందా సమాధానమిస్తూ వీరి విడుదలకు 5 రోజులు ముందుగానే మహారాష్ట్ర ప్రభుత్వానికి తెలియపర్చడం జరిగిందన్నారు. వీరి విడుదల శాంతి భద్రతల గౌరవాన్ని కించపరుస్తుందన్న శ్రీ ఎ. డి. మణి అభిప్రాయంతో తాను అంగీకరించలేనని అన్నారు.

అమెరికా లేవు కార్మికులు సమ్మె జేస్తే మనకు ఆహార సరఫరా దెబ్బ తినే ప్రమాదం వుందని సుబ్రహ్మణ్యం అన్నారు.

పోటీపార్టీకిచ్చిన ఎన్నికల గుర్తుకు తీవ్ర అభ్యంతరం

ఎలెక్షన్ కమిషనర్‌కు శ్రీ డాంగే టెలిగ్రామ్

అజయ్‌నగర్ (బొంబాయి), డిసెంబరు 17

భారత కమ్యూనిస్టుపార్టీ నుంచి చీలిపోయి, పోటీపార్టీని స్థాపించుకొన్నవారికి నక్షత్రంతో సహా సుత్తి కొడవలిని ఎన్నికల చిహ్నంగా ఎలెక్షన్ కమిషన్ కేటాయించడంపట్ల కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఆక్షేపణ తెల్పింది.

పార్టీ అధ్యక్షులు శ్రీ డాంగే ఈ క్రింది టెలిగ్రామును నేడు ఎలెక్షన్ కమీషనర్‌కు పంపించారు.

"భారత కమ్యూనిస్టుపార్టీనుంచి చీలిపోయిన పక్షానికి ఎన్నికల గుర్తుగా కత్తి, సుత్తి, నక్షత్రం కేటాయించినట్లు పత్రికలలో వార్త ప్రచురితమైంది. దీనికి మా అభ్యంతరం తెలుపుతున్నాము. మా పార్టీ పతాకంపై, అనేక కార్మిక సంఘాల పతాకంపై, గుర్తుకూడా అదే. అంశేకాక ఎన్నికల గుర్తుపై వుండే కొడవలి, మా పార్టీకి కేటాయించిన ఎన్నికల చిహ్నం-కంకి కొడవలి.లో వుంది. దీనివల్ల ఓటర్లు గందరగోళంలో పడతారు. అందుచేత ఆ పక్షానికి మరొక ఎన్నికల గుర్తు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాము. పోస్టులో మీ పేర ఉత్తరం రాస్తున్నాము.

భవదీయుడు

ఎస్. ఏ. డాంగే,

భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు

దృశ్య చిత్రాలు

[విశాలాంధ్ర విశేషం]

అజయ్ నగర్, డిసెంబరు 18

అజయ్‌నగర్ ముఖద్వారానికి అగ్రభాగాన ఒక యువకుడు, ఒక యువతి కలసి, జ్వలిత జ్యోతిని పట్టుకున్నట్లు గల విగ్రహాన్ని ఆవిష్కరించారు. ద్వారానికి ఒకవైపు "భారత కమ్యూనిస్టుపార్టీ 7 వ మహాసభ వర్ధిల్లుగాక" అని, రెండోవైపు "స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం"అనే నినాదాలు వ్యాపర్చు కట్టబడ్డాయి. ఆక్కడకు ఎదురుగా "ప్రజల తిరుగుబాటుకోసం, న్యాయంకొరకు, మానవేంద్రుని పీనుగు, విదేశ వ్యాపారం జాతీయం చేయడానికై 'భారత బంద్' కై ముందుకు పొగండి"అనే నినాదంగల తెరను అమర్చారు.

పెండాలు లోపలభాగంలో సోదర పార్టీల పొటోల్ప్రతినిధులకు, మహాసభ ప్రతినిధులకు రాష్ట్రాలవారీగాను, పరిశీలకులకు ప్రత్యేకంగాను సీట్లు అమర్చారు.

ఎదురుగా మహా ఏయిత మార్క్స్, ఎంగెల్స్, లెనిన్‌ల చిత్రపటాలతో, కత్తిసుత్తి గల పెద్ద అరుణపతాకాన్ని వేదిక వెనుకవైపు అలంకరించారు.

"సోదర పార్టీల ప్రతినిధులకు మా నుస్వాగతం" అని వ్రాయబడ్డ బ్యానర్‌ను ప్రత్యేకంగా పెండాలకు అమర్చారు.

"పెండాలకు ఒకవైపు ప్రతినిధుల బసలను ఏర్పాటుచేశారు.

"కార్మికుల ప్రాథమిక హక్కులు కైతాంగ ప్రయోజనాలకై పూనర్నిర్మాణాల కోసం పోరాడండి".

"మన యువకులకు ఉచితవిద్య. ఉద్యోగ గ్యారంటీ ఉండాలి".

"జాతీయ ప్రజా స్వామ్య ప్రభుత్వాన్ని, జాతీయప్రజాస్వామ్యాన్ని నిర్మించండి"

"జాతీయ ప్రజాస్వామ్యం- జాతీయ పురోగమనానికి మార్గం"

"పేదరికత వ్యవస్థలోమహాజనం పొందిందని శీఘ్రతర అభివృద్ధి పోషణంలోనే పొందబడింది".

అనే నినాదాలు ప్రతినిధుల బసలకు పీర్పాటు చేసిన పెండాలపై వ్రాయబడ్డాయి.

పురందర్ స్టేడియంలో ప్రవేశించే ద్వారాలను, ప్రాచీన చిత్రకళ బొమ్మలను చిత్రించిన అట్టలతో అమర్చారు. దాదర్ ప్రధాన వీధిని, అరుణ పతాకాలతో శోభాయమానంగా అలంకరించారు.

ఘనాలో జౌళిఫ్యాక్టరీ నిర్మాణానికి భారత్ సహకారం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

ఘనాలో కుతబోళ్ళ ఫ్యాక్టరీని భారత-ఘనా సంయుక్త సహకారంతో నిర్మించనున్నారని తెలుస్తోంది. మనలోని ఓట్లాపది ప్రాజెక్టు క్రింద ఈ ఫ్యాక్టరీని నిర్మిస్తారు.

ఛైర్మన్ డాంగే లేఖకు ప్రధాని శాస్త్రిసమాధానం

కాంగో జాతీయవాదులపై షోంబే దురాగతాలను ఖండించే సమస్యపై

బొంబాయి, డిసెంబరు 17

సామ్రాజ్యవాదం, వలస విధానం ఏ యే రూపాలలో ప్రత్యక్షమవుతున్నప్పటికీ భారతదేశం వాటిని ఇదివరకువలెనే అచ్చిత్రంగా, నిర్ద్వంద్వంగా ఎదిరించి నిలబడుతుందని భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి భారత కమ్యూనిస్టుపార్టీ ఛైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగేకు వ్రాసిన ఒక లేఖలో స్పష్టం చేశారు.

కాంగోలో జాతీయవాదులపై షోంబే జరుపుతున్న పైశాచిక దుర్యంసను భారత ప్రభుత్వం నిర్ద్వంద్వంగా ఖండించవలసిందిగా శ్రీ డాంగే తమ లేఖలో తెలియజేశారు.

శ్రీ శాస్త్రి డిసెంబరు 9 వ తేదీన వ్రాసిన ఈ ఉత్తరాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యాలయంవారు నేడిక్కడ విడుదల చేశారు.

ప్రధానిశాస్త్రి తమ సమాధానంలో, "కాంగోవిషయమై భారత ప్రభుత్వ వైఖరి సుస్పష్టంగాను, నిర్ద్వంద్వంగాను ఉంటుంది. కాంగో 1960 లో స్వాతంత్ర్యం సంపాదించినప్పటి నుండి భారతదేశం ఇదేవైఖరి అవలంబించుతున్నదని తెలియజేశారు. లేఖలో ఇలా తెలిపారు:

కొత్తగా ఏర్పడిన ఈ రిపబ్లిక్ పైలవారి దోక్యం లేకుండా తనకాళ్ళపై తాను నిలబడాలనీ, అంతర్జాతీయ రంగంలో తన సముచిత స్థానాన్ని అది అలంకరించాలనీ మేము అభిలషిస్తున్నాము.

కాంగో విషయంలో బహిరంగ చేసిన కృషికి భారత ప్రభుత్వం తన పూర్తి తోడ్పాటు ఇచ్చింది. కాంగోలో ప్రస్తుతం జరుగుతున్న హత్యాకాండను ఆపుజేయడానికి కాంగోనుండి విదేశీ కిరాయి సైనికులను వైదికి నెట్టివేయడానికి, జాతీయ సామరస్యం తిరిగి నెలకొనే టట్లు చేయడానికి ఆఫ్రికా ఐక్యతా సంఘం చేస్తున్న కృషి జయప్రదం కావాలని కూడా భారత ప్రభుత్వం ఆశిస్తూంది.

కాంగోలో నిరంతరం మారుతున్న పరిస్థితుల విషయంలో భారత ప్రభుత్వం అవలంబించుతున్న సుస్థిర వైఖరికి ఇవి ప్రాతిపదికలు.

ఇటీవల స్టాన్లీవిల్లీలో జరిగిన దురదృష్టకర సంఘటనల విషయంలో భారతదేశ అధికార ప్రతినిధి తమ తీవ్రవైఖరిని వ్యక్తం చేశారు.

ఈ విషయం మీకు పత్రికలలో చూచే ఉంటారు. సామ్రాజ్యవాదంవల్ల వలస విధానం వల్ల-అని ఏ రూపంలో ప్రదర్శితమయినప్పటికీ- మా వైఖరి మునుపెంత దృఢమైనదిగానూ అదంతలింగనూ ఉందేగా ఇప్పుడూ అలాగే ఉంటుందనే విషయంలో మీకెట్టి సందేహమూ అక్కరలేదు.

హెరాల్డ్ విల్సన్‌పై ప్రతినిధుల వత్తిడి

లండన్, డిసెంబరు 17

బ్రిటిషు లేబరు పార్టీలోని అతివాద వర్గం అణ్వస్త్రాల వదుపుపై ప్రధాని హెరాల్డ్ విల్సన్‌పై విపరీతమైన వత్తిడి తెస్తున్నట్లు తెలుస్తున్నది.

తాతా రైలు ఇంజన్ల ఫ్యాక్టరీలో 8 వేలమంది సమ్మె: పలు ప్రాంతాల్లో 144 వ సెక్షను అమలు

ఉనికర్‌పూర్, డిసెంబరు 18

తాతా నగర్‌లోని తాతా రైలు ఇంజన్ల ఫ్యాక్టరీ కార్మికులు ఎనిమిది వేల మంది నిన్న వైకాయింపు సమ్మెచేశారు. బుధవారంనాడు కొద్ది మంది ప్రారంభించిన ఈసమ్మె నిన్నటికి ఇంతగా విస్తరించింది.

కరువుభత్యాన్ని పెంచాలనీ, కార్మికుల పదవీవిరమణ వయస్సు పూర్తికాలం వైద్యసౌకర్యాలు ఉండాలనీ, ఎనిమిది మాసాలక్రితం యజమానులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలనీ కార్మికులు డిమాండు చేస్తున్నారు.

ఈ డిమాండులను ఇదివరకే మధ్యవర్తి తీర్పుకు నివేదించడం జరిగింది కాబట్టి ఈసమ్మె చట్టవిరుద్ధమని పెదరిస్తూ లేబర్ కమీషనర్ శౌరిరోజనే యూనియన్‌కి నోటీసు ఇచ్చారు. యజమానులు, కార్మికుల ప్రతినిధులతో ఆయన నిన్న జరిపిన సమావేశం విఫలమయింది.

ఈ పెద్దకో ఫ్యాక్టరీ ఉన్న ప్రాంతంలో ఈ నెల 16 నుండి అమలుజరిపిన 144 వ సెక్షన్‌ని ఇప్పుడు పరిసర ప్రాంతాలకుకూడా విస్తరింప జేశారు.

బెల్గ్రేడ్ నుంచి రాజశేఖరరెడ్డి బొంబాయి ఆగమనం

అజయ్‌హెడ్‌నగర్, డిసెంబరు 14

యుగోస్లావియా కమ్యూనిస్టు మహాసభలో పాల్గొన్న భారత కమ్యూనిస్టుపార్టీ పొటోర్డ ప్రతినిధివర్గం బొంబాయికి తిరిగి వచ్చింది. ఈ ప్రతినిధివర్గంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖరరెడ్డి, రాజస్థాన్ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ హెచ్. కె. వ్యాస్ పత్యులు. (వి. వి.)

అమర వీరులకు పుష్పాంజలి ఘటించి వస్తూన్న శ్రీయుతులు డాంగే, రాజేశ్వరరావు, పొనమరోవ్.

భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభల వివరాలు

1924	మనదేశంలో తొలి కమ్యూనిస్టు సెల్ నిర్మాణం.
1929	భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ నిర్మాణం.
1943	బొంబాయిలో ప్రథమ మహాసభ.
1948	కలకత్తాలో రెండవ మహాసభ.
1953	మదురైలో మూడవ మహాసభ.
1956	పాల్ఘాట్‌లో నాల్గవ మహాసభ.
1958	అమృతసర్‌లో ఐదవ (ప్రత్యేక) మహాసభ.
1961	విజయవాడలో ఆరవ మహాసభ.

విశాలాంధ్ర

దక్షిణాఫ్రికా

శ్వేతజాత్యహంకారానికీ, ఫాసిస్టు నియంతృత్వానికీ దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి పెట్టింది పేరు. కాలప్రవాహానికి ఎదురీదుతున్న వెర్వోర్డు ప్రభుత్వం ప్రపంచ దృష్టిలో ఎన్నడో అప్రతిష్టపాలైంది. దాని ఫాసిస్టు కర్కశకృత్యాలను కొందరు శ్వేతజాతీయులు సైతం ఏవగించుకొంటున్నారు. వెర్వోర్డు ప్రభుత్వం రంగుజాతులపట్ల చూపే వివక్షనూ, "మాలపల్లి" చట్టాలనూ, నిరంకుశ చర్యలనూ ధిక్కరించినందులకు దేశ భక్తులెందరో కారాగార వాసాల పాలయ్యారు, ఉరికంబాల కెక్కారు. చిత్రహింసలకు గురిఅయ్యారు. ఈ లాక్షణికదమనకాండ ఇంకా కొనసాగుతూనేవుంది.

ఒక్క ఉదాహరణ చెబితేచాలు దక్షిణాఫ్రికాలోని దౌష్ట్య విధానానికీ, జొహాన్స్‌బర్గ్‌లోని యూనివర్శిటీ అధ్యాపకుడు జెన్నిస్‌హిగ్స్ జాతి వివక్ష ఉద్యమంలో పాల్గొన్నాడట. నిషేధింపబడిన లిబరల్ పార్టీలో సభ్యుడట. పైగా నీగ్రో యువతిని పెండ్లాడాడట.

ఈ "పాపానికి"గాను అతడు దక్షిణాఫ్రికాను వదలి ఉత్తర కొరియాలో ఉంటున్నా, కొందరు దుండగులు అతని ఇంట్లో ప్రవేశించి తీవ్రంగా గాయపరచారు. జలవంతాన కాళ్ళూ చేతులూకట్టి కారులో తీసుకు వెళ్ళి జొహాన్స్‌బర్గ్ శివార్లలో పారవేశారు. ప్రపంచ వ్యాపితంగా అందోళన చేసిన పిమ్మటగాని కొన్నాళ్ళకు అయనకు విముక్తి కల్గలేదు.

ఈనాడు దక్షిణాఫ్రికా జైళ్ళలో ప్రగ్గుతున్నది వేలాది విద్యార్థులు, అధ్యాపకులు, పాత్రికేయులు, క్రీడాకారులు, రచయితలు, కార్మికులూ. ఏమాత్రం అనుమానం ఉన్నా, జాతి వివక్ష విధానం గురించి ఏ మాత్రం ప్రశ్నించినా అతడు జైలుపాలు కావలసిందే. రూయీవేకర్ అనే న్యాయవాది ఒక ఆఫ్రికన్ తరపున కోర్టులో వాదించబోతుండగానే అతన్ని జైలుపాలు చేసింది ప్రభుత్వం. రోజుకు వగటున అరెస్టయే వారి సంఖ్య ఈనాడు [illegible] గత సంవత్సరం అరెస్టయినవారి సంఖ్య మాత్రే దమనకాండ ఎంత పరాకాష్ఠ చెందిందో బోధపడుతుంది. ప్రతి [illegible] గురిలో ఒకరుబందీయే. 5 లక్షల మంది జైళ్ళపాలయ్యారు. 115 మందిని తరిలియబడ్డారు, 14 వేల మంది ఆఫ్రికన్లు, 270 మంది రంగు జాతులవారు 881 తెల్లవారూ కారణా చెప్పలేకు గురిఅయ్యారు.

దక్షిణాఫ్రికాలో అనేక సంవత్సరాలుగా ఈ పైశాచిక హత్యాకాండ కొనసాగుతున్నది 1948-60 సంవత్సరాలమధ్య దక్షిణాఫ్రికా పోలీసులు తుపాకీ గుండుకు బలయైపోయిన వల్లవారు సుమారు మూడులక్షల మంది. ఈ నాళ్లేండ్లలోకూడా ఈ హత్యాకాండ ఏమాత్రం తగ్గలేదు

దక్షిణాఫ్రికా ప్రభుత్వపు ఈ అనాగరిక చర్యలను సర్వత్రా స్వాతంత్ర్య ప్రియులు ఖండించారు. అనేక సందర్భాలలో బరాసలోని వివిధ సంఘాల ముందు ఈ సమస్య చర్చింపబడింది. ఈ విషయంలో ఐరాస మానవ హక్కుల తీర్మానాన్ని,తదితర తీర్మానాలనుకూడా దక్షిణాఫ్రికాప్రభుత్వం ఖాతరు చేయడంలేదు. దక్షిణాఫ్రికాపై ఆంక్షలు విధించాలని బరాస జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని కూడా ఆచరణలో పెట్టకుండా సామ్రాజ్యవాద దేశాలు - ముఖ్యంగా బ్రిటన్ అమెరికాలు - ఉల్లంఘించుతున్నాయి. పైపెచ్చు అవి అర్థికంగా, సైనికంగా ఆ ప్రభుత్వాన్ని ఆదుకొంటున్నాయి.

దక్షిణాఫ్రికాకు సామ్రాజ్యవాదుల ఆర్థిక సైనిక సహాయాన్ని అందించడంలో అభ్యుదయకర దేశాల సహకార సహాయాలను భారత ప్రభుత్వం తీసుకోవాలని భారత కమ్యూనిస్టుపార్టీ సప్తమ మహాసభ ఒక తీర్మానంలో కోరుతూంది.

సామ్రాజ్యవాదుల సిగ్గుమాలిన సహాయసహకారాలులేకపోతే వెర్వోర్డ్ ప్రభుత్వం తనపాటికి పతనమయి వుండేదని ఈ తీర్మానం స్పష్టం చేసింది. దక్షిణ కొడిషియాలో బ్రిటిష్ ప్రభుత్వ వైఖరిని ఎదిరించి పోరుతున్న స్వాతంత్ర్య కాముక పోర్చుగీసు పలువురితో

ఉపాధ్యాయులపట్ల గుంటూరు టి.ఎస్.ఓ అనుచిత ప్రవర్తన

దర్యాప్తు జరపవలసినదిగా కలెక్టరుకు మెమోరాండం

గుంటూరు, డిసెంబరు 18

గోధుమలు, బియ్యం కంట్రోలు ధరలకు సబ్సిడీ చేయించవలసినదిగా కోరుతూ గుంటూరు మున్సిపల్ స్కూలులో పనిచేసే ఉర్దూ ఉపాధ్యాయులు కొందరు మొన్న ఇక్కడ తాలూకాసప్లయి ఆఫీసరు వద్దకువెళ్ళి పిటిషన్ సమర్పించుకోగా ఆయన గోధుమలకు పాకిస్తాన్ వెళ్ళమంటూ అనుచితంగా ప్రవర్తించి వారినిఆఫీసు నుండి గెంటి వేయించినట్లు తెలుస్తున్నది.

ఈ విషయాన్ని వారు జిల్లాకలెక్టరుకు తెలుపుతూ విచారించవలసిందిగా కోరారు.

ఈ ఉపాధ్యాయులలో కొందరిని గోధుమ అన్నం మాత్రమే తినమని పైద్యులు సలహా యిచ్చారని, తాము తాలూకా సప్లయి ఆఫీసరుకు పెట్టుకున్న అర్జీపై మునిసిపల్ కమిషనర్ కూడా సిఫారసు చేశారని వీరు కలెక్టరుకు సమర్పించిన మెమోరాండంలో తెలుపుకొన్నారు.

తాము అర్జీని సమర్పించడానికి వెళ్ళగా టి. యస్. ఓ కంట్రోలు బియ్యాసేమీలేవని చెప్పారని, దానిపై కనీసం గోధుమలైనా సప్లయి చేయించవలసినదని అడుగగా ఆయన అగ్రహంతో అనుచితంగా ప్రవర్తించి, అవమాన కరంగా మాట్లాడుతూ "పాకిస్తాన్ వెళ్ళి గోధుమలు తెచ్చుకోండి" అని సమాధానమిచ్చారని వీరు తెలిపారు.

దీనిపై మేము కారణీయులం, మీరు అవిరళంగా న్యూనతవరకు మాట్లాడడం బాగు లేదని చెప్పగా తాలూకా సప్లయి ఆఫీసరు ఆగ్రహంతో తమను బలవంతాన ఆక్కడనుండి పంపించివేసినట్లుఉపాధ్యాయులు తెలియజేశారు.

ఈ సంఘటనపై దర్యాప్తు జరిపించి వలసినదిగా వారు జిల్లాకలెక్టరును కోరారు.

బొంబాయిలో పట్టుబడ్డ 29 లక్షల కరెన్సీనోట్లు బంగారం, ఎవరివి ?

లోక్‌సభలో ప్రశ్న పరంపర ఆర్థిక మంత్రి కృష్ణమాచారి తలాతోకాలేని సమాధానం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

"బొంబాయిలో ఇటీవలపట్టుబడిన రు. 29 లక్షల 50 వేలవిలువగల బంగారం, కరెన్సీనోట్లు ఎవరివి ?" అన్న ప్రశ్నకు నేడు లోక్‌సభలో ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి సరియైన సమాధానం యివ్వలేక "అదంతా బొంబాయి పోలీసుల విచారణలో ఉందని" చెప్పి తప్పించుకున్నారు. దీనిపై సభ్యులు ప్రశ్నలవర్షం కురిపించగా "ఈ దొంగ సొమ్ము దొరికినమాట నిజమేనని ధృవపరుస్తున్నాం" అని చెబుతూ ఇదంతా ఆయా రాష్ట్రప్రభుత్వాలు చూసుకోవలసిన విషయాలని మంత్రులు దాటవేశారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ప్రకాశవీర శాస్త్రి నేడు లోక్‌సభలో ఒక ప్రశ్న అడుగుతూ "అనేక లక్షల రూపాయల విలువచేసే బంగారం, కరెన్సీ నోట్లు బొంబాయిలో సి. ఎస్. టి. 3570 కారులో పట్టుబడ్డమాట నిజమేనా? ఇదే నెంబరు కల మరో కారు అత్యవసరమైన సామాగ్రిని తీసుకొని పోతుండగా "రూపార్" వద్ద పట్టుబడినమాట నిజమేనా? ఈ బంగారం,డబ్బు కరెన్సీ ఈ సామాగ్రి ఎవరివి? దీనిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?"అని అడిగాడు.

ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. సాహూ దీనికి సమాధానంయిస్తూ, పై విధంగా బొంబాయిలో పట్టుబడినమాట వాస్తవమేనని అన్నారు. ఈ బంగారం,కరెన్సీ నోట్లు విలువ రు. 29 లక్షల 50 వేలు ఉంటు దనిఅన్నారు. ప్రశ్నలోని రెండవ అంశానికి సమాధానం యిస్తూ ఈ అత్యవసర సామగ్రిని తీసుకొని పోతున్న కారు ఒక బిల్డింగ్ కంట్రాక్టరుకు చెందినదనీ, కాని సి. ఎస్. టి. 3570 నంబరు మాత్రం దొంగ నెంబరనీ, దీనిని నంజాబు పోలీసులు పట్టుకొన్నారనీ, ఈ విషయం పంజాబు ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించుతూందనీ అన్నారు.

ప్రకాశవీరశాస్త్రి ఈ బంగారం, కరెన్సీ తీసుకొని వెళ్ళే మోటారు, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి ప్రతాప్‌సింగ్ కైరాన్‌కు సంబంధం ఉందా? అంటే అతనిపై ఏమైనా విచారణ జరుపుతున్నారా? అని అడిగారు.

ఈ అదనపు ప్రశ్నలకు అర్థికమంత్రి ఒక్కటే సమాధానం యిచ్చారు. జరుగుతున్నందిన సమాధానానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా పంజాబ్ ప్రభుత్వం మీదనే ఆధారపడివుంది. పంజాబు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తెలిపినదల్లా లారీలో అత్యవసర సామగ్రులున్నాయనీ, అనుమతి లేకుండా ఈ రవాణా జరుగకూడదనీ మాత్రమే.

కాళహస్తి తాలూకాలో తీవ్రమైన కలరా: అనేక మంది మృతి

కాళహస్తి, డిసెంబరు 18

గత నాలుగు మాసాలుగా చిత్తూరుజిల్లా కాళహస్తి తాలూకాలో కలరా వ్యాధి ఒక గ్రామంనుండి మరొక గ్రామానికి వ్యాపిస్తున్నది. పిలమేడు, రాజుపల్లె, కలవకూరు గ్రామాలలో దాదాపు 12 మంది దవిపోయిన తరువాత కలవకూరు గ్రామంనుండికన మన. చేదుకు వ్యాపించి అక్కడ ముగ్గురు మరణించారు, అర్బరనుండి కాటూరు గ్రామానికి వ్యాపించింది. అక్కడ ముగ్గురు మృత్యువాత బడ్డారు. ఈనందర్భములో కాళహస్తిలో చెదురుమదురుగానే యీ వ్యాధి వ్యాపించి వుంది. దజనుమంది వరకు కాళహస్తిలో దవిపోయారు. ఇది అంతా ఒకటి నెలరోజుల కాలం లోపలనే సంభవించి నట్లు తెలియగలదు. తిరిగి పక్షంరోజులుగా పాపానాయుడు పేటలో కొందరు గుర్తుమెఱుగక ఇస్తారు. గోవిందవరంలో ఇద్దరు, యం. ఆర్. పల్లెలో ముగ్గురు, చెన్నిపల్లెలో ఇద్దరు దవిపోయారు.

ఈరోజు అందుకున్న వార్తలమేరకు - పూడి అనే చెన్నకేశవపురంలో నలుగురు దవిపోయారని, చింతపూడిలో ఒకరు దవిపోయారని తెలుస్తున్నది. గ్రామాల పరిస్థితి అలాగుంటే, కాళహస్తిలో ఒక వారం రోజులుగా ఈ వ్యాధి తీవ్రంగా వ్యాపిస్తున్నది. గ్రామాలనుండి రైతాంగం కూడా పట్టణానికి రావడం తగ్గిపోయింది. పట్టణజీవితమే వెలవెల పోతున్నది. ఇప్పటి వరకు కాళహస్తి పట్టణంలో నాలుగు రోజుల లోపున దవిపోయినవారి సంఖ్య ఏడు.

పర్యవసానంగా పరిణమిస్తుంటే, రాష్ట్రప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ అంగామిరెడ్డిగారు కాళహస్తికి మొన్న విచ్చేసిన సందర్భంలో జిల్లా ఆరోగ్యశాఖాధికారి కాళహస్తికి వచ్చి రోమోగాని గత నాలుగు మూడు రోజులుగా గ్రామం నుండి గ్రామానికి యీ వ్యాధి ప్రాకుతూవుంటే గట్టిదర్యాప్తు తీసుకోనేందుకు కాళహస్తికి వచ్చినట్టు ఏ మీ అగుపించడం లేదు. పూడి మండయితీదొడ్డు సైన్ - పెనిమెంటు చెరువు క్రింద నున్న సమాధానములోపూడి గ్రామంలో నలుగురు కలరాలో దవిపోయారు. మరొకదజనమందికి వ్యాధిసోకి వుండగా, పూడి గ్రామంవచ్చి ఇన్యాలేవన్స్ చేసిన ఆరోగ్యశాఖాధికారి. పూడి గ్రామానికి నాలుగు పర్లాంగుల దూరంలోవున్న రంగయ్యగుంటలో ఇనాలేవన్స్ చేయలేదంటే మందాయతి సమితుల పరిపాలన జాగ్రత్త ఏవిధంగా వుంటో స్పష్టం. (పి. పి)

బ్రిటిష్ ప్రధాని మాస్కో సందర్శన

లండన్, డిసెంబరు 18

సోవియట్ ప్రధాని బ్రిటన్ పర్యటనకు వచ్చే లోపుగానే, హెరాల్డ్ విల్సన్ మాస్కో యాత్ర జరవగలదని ఇక్కడ అనుకుంటున్నారు.

కానిగిన్ వచ్చే [illegible] వుల్లో గాని, ఎండాకాలం తొలి రోజుల్లో గాని బ్రిటన్ వస్తాడు. మార్చి నెలలో అంద్రీ గ్రోమికో లండన్ వస్తాడు.

కళపట్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరుగా వున్న శ్రీ జి. కృష్ణమూర్తిగారు అనంతపురం జిల్లాకు హార్బరిది చార్జి తీసుకున్నారు. అనంతపురం జిల్లాలో మూడు సంవత్సరాలుగా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరులేడు.

బ్రిటిషు లేబరు ప్రభుత్వ విధానాలకు సమర్థన

కామన్స్‌సభలో 20 వోట్ల మెజారిటీ

లండన్, డిసెంబరు 17

బ్రిటిషు లేబరు ప్రభుత్వం అనుసరిస్తున్న అణ్వస్త్ర, రక్షణవిధానాలను పార్లమెంటు నేడు 311-291 ఓట్లతో ఆమోదించింది. లిబరల్ పార్టీ సభ్యులు కూడా ప్రభుత్వ పక్షాన వోటు చేయడంతో, లేబరు ప్రభుత్వానికి 20 వోట్ల మెజారిటీ లభించింది.

లేబరు ప్రభుత్వం రూపొందించిన "అట్లాంటిక్ అణ్వస్త్ర బలం" పథకం వల్ల ఉత్తర అట్లాంటిక్ సైనిక కూటమి రెండుగా బద్దలుకాగల ప్రమాదం వుందని బ్రిటిషు మాజీ ప్రధాని, కన్సర్వేటివ్ పక్ష నాయకుడు పర్ అలెక్ డగ్లస్ హోమ్ నేటిరాత్రి కామన్స్ సభలో నిశితంగా విమర్శించారు.

(బ్రిటిషు ప్రభుత్వ పథకాన్ని వేరొకచోట ప్రకటిస్తున్నాము. —సం.)

కన్సర్వేటివ్ నాయకుడు డగ్లస్ హోమ్ చేసిన విమర్శకు సమాధానమిస్తూ, బ్రిటిషు ప్రధాని విల్సన్ కన్సర్వేటివ్ ప్రభుత్వం హయాంలోని అణ్వస్త్ర, రక్షణ విధానాలను నిశితంగా దుయ్యబట్టారు.

కన్సర్వేటివ్ ప్రభుత్వం తలపెట్టిన పోలరిస్ జలాంతర్గాములు స్వతంత్ర అణ్వస్త్ర ప్రతిరోధక శక్తిగా పనిచేయజాలవని, "రాకెట్ బార్ హెడ్స్‌పై" ప్రేల్చరానికి అవసరమైన ప్రేలుడు పదార్థాల కోసం బ్రిటన్ అమెరికాపై ఆధారపడవలసి వుందని విల్సన్ వెల్లడించగానే పక్షాలలో పెద్దగందరగోళం జరుగుతోంది.

సోవియట్ యూనియన్‌తో ఒంటరిగా యుద్ధంసాగించే విధానాన్ని కన్సర్వేటివ్ ప్రభుత్వం అనుసరించినదని, ఈ విధానాన్ని అనుసరిస్తే, బ్రిటిషు దీనిపై ప్రాయిజు మిగలకుండా పోతారని విల్సన్ విమర్శించారు.

"సమాధానం చెప్పు, సమాధానం చెప్పు" అంటూ లేచిన సభ్యులు కేకలు వేశారు. అయినా మాజీ ప్రధాని డగ్లస్ హోమ్ తన న్యాయాన్ని పూర్తిగా పూర్తిచేసుకున్నారు.

స్వతంత్ర అణ్వస్త్ర ప్రతిరోధక శక్తిని బ్రిటన్ కల్గి వుండాలన్న విధానాన్ని అమలు జరపాలంటూ కన్సర్వేటివ్ నాయకుడు డగ్లస్ హోమ్‌చేస్తున్నసూచనపై విరుచుకుపడినట్లయి. ప్రమాదంలోని ప్రతి రాజ్యం ఇదే విధానాన్ని అనుసరిస్తే, మానవజాతి గతి ఏమవుతుందని విల్సన్ ప్రశ్నించారు.

భారతదేశం కూడా స్వతంత్ర అణ్వస్త్ర ప్రతిరోధక శక్తిని కలిగివుండాలని డగ్లస్ హోమ్ వకాలాడుతూనారా అని విల్సన్ ప్రశ్నించారు. అలా పలకాలిస్తే, మరి పాకిస్తాన్ మాటేమిటి? పాకిస్తాన్‌కూడా అణు రాజ్యంగా తయారు కావలసిందే గదా? అని కూడా విల్సన్ ప్రశ్నించారు.

అమెరికా సహాయం పొందకుండా, బ్రిటన్ స్వంత అణ్వస్త్ర ప్రతిరోధక శక్తిని సంపాదించుకోవాలని విల్సన్ స్పష్టంచేశారు.

ఈ సందర్భంలో బ్రిటిష్ మాజీ రక్షణ మంత్రి పీటర్ థార్నీక్రాఫ్ట్ తోటా కల్గించుకుంటూ "మీరు సభకు తెలుపున్న విషయాలు యథార్థాలు కావు" అన్నారు.

"కావాలంటే వచ్చి మా దగ్గరవున్న అధికార పత్రాలను పరిశీలించుకోండి" అని విల్సన్ ఆయనకు సమాధానమిచ్చారు.

బ్రిటిష్ సైనిక పథకం

పార్లమెంటులో విల్సన్ వెల్లడి

లండన్, డిసెంబరు 17

బ్రిటిష్ ప్రధాని విల్సన్ నిన్న తమ పార్లమెంటులో, అమెరికా ప్రతిపాదిస్తున్న ఉత్తర అట్లాంటిక్ కూటమి అణ్వస్త్ర పథకానికి తమ ప్రత్యామ్నాయ పథకాన్ని వెల్లడించారు.

ఈ బలగంలో నాయకుడు ఎవరా అండాలని అనుకుంటున్నారు. ఇలాంటి విషయాల్లో మిమ్మలను సవిస్తార చేయుటకు మాకు అభ్యంతరం లేదు. ఇక ముందు కూడా యీబిల్లును బయటపెడ్తారని ఆశిస్తూ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరారు. తీర్మానాన్ని ఆమోదించి కమిటీకు అప్పగించారు.

సమ్మెకు మద్రాస్ సర్కిల్ స్టేట్ బ్యాంక్ ఉద్యోగుల నిర్ణయం

మద్రాసు, డిసెంబరు 17

ఈ నెల 80 వ తేదీలోగా తమ డిమాండ్లను పరిశీలించి పరిష్కరించకపోతే సమ్మెకు పూనుకుంటామని మద్రాసు సర్కిల్ స్టేట్ బ్యాంకు ఉద్యోగులు వేరొక ప్రకటనలో మేనేజిమెంటును హెచ్చరించారు.

మేనేజిమెంటుకు సమ్మె నోటీసు అందజేశామని యూనియన్ అధ్యక్షులు పత్రికల వారితో అన్నారు. ఇప్పటినుండి ఓవర్ టైం చేయవలదని యూనియన్ సభ్యులకు కోరామని ఆయన అన్నారు.

ఉద్యోగుల నియామకంలో ఒక పద్ధతి వుండాలని, పెత్తదారీ పద్ధతులు అంతంకావాలనీ, బాంక్ అవార్డును సరిగా అమలు జరపాలనీ ఉద్యోగులు కోరుతున్నారు.

థాన్ ఎడారిలో ఇనుప నిల్వలు

న్యూఢిల్లీ, డిసెంబరు 17

థార్ ఎడారిలో అపారమయిన ఇనుప నిల్వలు, రాజస్థాన్‌లో నూనె నిల్వలు ఉన్నట్లు రిపోర్టు అవుతున్నట్టు అంతర్జాతీయ టూరిస్టు సర్కిలర్సుల మహాసభలో వెల్లడయ్యింది.

పొట్టూ సమీపంలో ఉష్ణజల కాసారాన్నుకనుగొనడం ఇప్పటికే శాంతి సంస్థపై పుడు విపరీతమైన ఆసక్తి తమమీద పడుతుందనే అభిప్రాయంతో ఆ పారిశ్రమ తమమీద పడుతుందనే అభిప్రాయంతో ఆ పారిశ్రమ తమపుట్టుకనేందుకు దాదు రాజీనామా చేసినట్లు కాపింద బడుతున్నదని శ్రీమతి లక్ష్మీమేనన్ అన్నారు.

నాగ శాసన సభ్యుల రాజీనామాపై లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 17

నాగ తిరుగుబాటుదార్లతో సంప్రదింపులకు ఇకముందు కూడా కొనసాగుతాయని, నాగా భూమి శాసనసభ సభ్యత్వానికి రాజీనామాలు ఇచ్చిన 12 మందీ, శాంతి చర్యలకు అడ్డంకంగా తయారుకారని విదేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి లక్ష్మీమేనన్ నేడు లోక్‌సభలో అన్నారు.

ఒక అవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ రాజీనామా యిస్తూ 12 మంది ప్రతినిధి సభ్యులు చేసిన ప్రకటనకు ప్రభుత్వం ప్రాముఖ్యతనూ ఇవ్వలేదని శ్రీమతి లక్ష్మీమేనన్ అన్నారు.

ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ రాజీనామాలు సమర్పించిన తమవారి ఆ శాసన సభ్యులు నాగా తిరుగుబాటుదార్లతో చేరలేదనీ ఉపముంత్రి చెప్పారు.

ప్రస్తుత నాగభూమి రాజకీయ పరిస్థితి కరిందని కారణంగా, తిరుగుబాటుదార్ల సహకారంతో ఎన్నికయిన ఆ 12 మంది శాసనసభ్యులు రాజీనామా ఇచ్చారని, తిరుగుబాటుదార్ల శక్తిని పదిన మొనర్చ నిశ్చయించుకున్నారని, ప్రధానంగా వున్న వార్తలు వాస్తవాలేనా అని హోంమంత్రిని ప్రశ్నించారు.

రాజీనామా పత్రంలో ఏ కారణంగా తాము తమ పదవులకు రాజీనామా చేస్తున్నారో వారు తెల్పలేదని అయితే శాంతి సంస్థపై పుడు విపరీతమైన తమమీద పడుతుందనే అభిప్రాయంతో ఆ పారిశ్రమ తమపుట్టుకనేందుకు దాదు రాజీనామా చేసినట్లు కాపింద బడుతున్నదని శ్రీమతి లక్ష్మీమేనన్ అన్నారు.

హోంశాఖ, నార్త్‌ఈస్ట్‌లోనే కొంత మంది సభ్యులు, నాగ సభ్యుల ప్రకటన ముఖ్యమైనదిగా తలపడినో పరిణామ పరియైన సమాధానాన్ని మంత్రి ఏ పద్ధతిగా అందజేయగలరని అడిగారు. మంత్రి నాగ సభ్యుల ప్రకటనను అనుసరిస్తారా? తదితరా? తర్వాత వచ్చిన ప్రకటనను, ఆ నాగ సభ్యుల కార్యకలాపాలను పరిశీలించారా అని అడిగారు.

నాగ సభ్యుల ప్రకటనను ప్రభుత్వంయావత్తూ పూర్తిగా అర్థంచేసుకున్న మీదట, ఆ ప్రకటన గూర్చి సంప్రదింపులకు సంబంధించినంత వరకు ఎట్టి 'ప్రాముఖ్యత' ఇవ్వనవసరం లేదనే నిర్ణయానికి వచ్చినట్లు అనిపిస్తోంది. ఆ నాగ సభ్యుల సంప్రదింపులకు ఎట్టి అడంకాన్ని కల్గించబోరని శ్రీమతి లక్ష్మీమేనన్ అన్నారు.

నాగభూమి వ్యవహారాలను విదేశ వ్యవహారాలమంత్రిత్వశాఖే చూస్తున్నదనీ, ఆ వ్యవహారాలను చూడటం దేశీయ గిరిజన ఎఫ్యిరు ప్రారంభిస్తుందని శ్రీ హెచ్. వి. కామత్ అడిగారు.

ప్రశ్నోత్తర సమయంలో ఈ ప్రశ్నను అడగకూడదని స్పీకర్ అన్నారు.

దేశీయాంగమంత్రి, ప్రధాని కాపీ ఇచ్చిన హామీలను స్పీకర్ దృష్టికి పదుపుడు ప్రతిపక్ష సభ్యులు తీసికొని వచ్చారు.

రంగా: హోంమంత్రి ఈ విషయాన్ని ప్రధానితో చర్చిస్తానని హామీ ఇచ్చారు. గత రెండునాళ్లల్లో ప్రభుత్వం ఈ విషయమై ఏం చేసింది?

యు. యస్. త్రివేది: విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ నాగా సమస్యను తీసుకోవటం ప్రజలకు సంతృప్తిని కలిగించలేదేమో.

నాథ్‌పాస్: విదేశ వ్యవహారాల చర్చ సందర్భంలో ఈ విషయమై చర్చించడం తీసుకుంటున్నాం అని ప్రధాని అన్నారు. ఈ విషయంలో ఏం చర్యలు తీసుకోబడ్డాయి?

ప్రధాని కాపీ జోక్యంకల్పించుకొని తాను చెప్పినమాట వాస్తవమేనని, నాగ తిరుగుబాటుదార్లతో ఈ విషయంలో ఒక 'ఒప్పందం' వున్నదనీ, ఇది అంతరంగిక విషయమని, ఈ సమస్యను పరిశీలించటానికి సభ్యులు ప్రభుత్వానికి కొంతకాలాన్ని ఇవ్వాలని అన్నారు. కాపీ 'ఒప్పందం' అనే పదాన్ని ప్రయోగించగానే పెక్కుమంది సభ్యులలేచి, ఆ 'ఒప్పందం' అనేదాన్ని వివరించాలని కోరారు.

ఈ విషయంపై ఇంకా ప్రశ్నలు వేయటానికి అనుమతి నివ్వకుండా స్పీకర్ ఎజెండాలో మరో అంశాన్ని చర్చకు తీసికున్నారు.

గుంటూరులో వ్యవసాయ ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు

జపాన్ వ్యవసాయ నిపుణులతో చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 17

భారత దేశానికి జపాన్ చేయు ఆర్థిక, సాంకేతిక సహాయంలో ఒక భాగంగా, దేశంలోని నాల్గు రాష్ట్రాలలో వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాలను నెలకొల్పటం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులోను, మైసూర్ (మైసూర్), ఎర్నాకులం (కేరళ), కొలాబా (మహారాష్ట్ర),లలోను వీటిని ఏర్పాటు చేస్తారు.

జపాన్ వ్యవసాయ నిపుణులు ఈ వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాల్లో, జపాన్ దేశపు వ్యవసాయపని విధానాలను ప్రదర్శించి, వాటిగురించి వివరిస్తారు.

భారతదేశ వ్యవసాయ సాంకేతిక నిపుణులకు, రైతులకు, శిక్షణా కేంద్రాలుగా ఈ ప్రదర్శన క్షేత్రాలు పనికొస్తాయి.

ఈ నాలుగు ప్రదర్శన క్షేత్రాలకు అవసరమైన సాంకేతిక నిల్వలిచ్చి, యంత్రాలు, పనిముట్లు, యంత్ర విడిభాగాలు, తదితర యంత్ర సామాగ్రిని, ప్రదర్శన శాలలను ఏర్పాటుచేసి నిర్వహించటానికి కావలసిన సహకారాలను జపాన్ దేశం సమకూరుస్తుంది.

ఈ సహాయానికి సంబంధించిన ఒక ఒప్పందంపై, ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఆర్థిక వ్యవహారాల విభాగం కార్యదర్శి శ్రీ భూతలింగం, భారతదేశంలో జపాన్ రాయబారి ఐన మాట్సుదయిరా సంతకాలు చేశారు.

నాగా సమస్యపై 28 న తిరిగి చర్చ

కలకత్తా, డిసెంబరు 18

భారత ప్రభుత్వ ప్రతినిధులకూ, అజ్ఞాత నాగ నాయకుల ప్రతినిధులకూ మధ్య చర్చలు ఈ నెల 28 వ తేదీన తిరిగి ప్రారంభమవుతాయని, శాంతి సమితి సభ్యుడు శ్రీ జయప్రకాష్ నారాయణ్ నేడు పత్రికా ఎలేకరులకు తెలిపారు. రాయన ఫిల్లా.గౌహతికి ఈ వేళ అదయం బయలుదేరారు. శాంతి సంప్రతి పల్లో ఏవైనా అరి అనిపించినట్లో శాంతి సమితి షిల్లాంగ్‌లో సమావేశమై నిర్ణయించు కుంటుందని కూడా ఆయన తెలిపారు.

వాటిలో బ్రిటన్‌కు చెందిన యీ క్రిస్మిడగా బాండాలని ఆయన చెప్పారు.

1. బాలో కూటమి వెలువల, యితర్రాజ్యాలు మద్దతునిస్తున్నవి బాండ్లు గాక, మిగిలినవి బ్రిటన్‌కు ఇబాలాంటి బాండ్లు 200 డాలా వున్నవి.

2. బ్రిటిష్ పోలారిస్ జలాంతర్గాములు. ఈ దశలో ఇంకా యేర్పాటు కాలేదు. మున్ముందు ఇవి 5 వరకు వుండగలవని అంచనా.

3. కనీసంగా అదే సంఖ్యలో అమెరికన్ జలాంతర్గాములు.

4. ఈ ఉమ్మడి బలగం నిర్వహణలో అణ్వస్త్రాలు లేని రాజ్యాలు కూడా పాల్గొనే టందుకు అవకాశం వుంటాయి.

అమెరికా ప్రతిపాదిస్తున్న అణ్వస్త్రసహిత ఉమ్మడి నౌకా బలగం యేర్పాటు విషయంలో బ్రిటన్ తన అభ్యంతరాలను వదులుకోలేదని గూడా ఆయన స్పష్టం చేశారు.

అణ్వస్త్ర వ్యాప్తిని నివారించేదే బ్రిటన్ ప్రధాన ఉద్దేశ్యం. ఈ రెండు పథకాలూ మిత్ర రాజ్యాల ముందు పెట్టి వారితో సంప్రదించడానికి అమెరికా ప్రభుత్వం సమ్మతించిందని ఆయన అన్నారు.

ఈ బలగంలో చేరే రాజ్యాలన్నింటికీ ప్రాతినిధ్యం వుండే ఒక పాలకసంస్థ వుండాలి. అణ్వస్త్రాలు లేని రాజ్యాలవారు కూడా కొత్తగా వాటిని సంపాదించబోవనీ. అణ్వస్త్రాలున్న రాజ్యాలు వాటి వ్యాప్తిని అనుమతించబోవనీ హామీ యివ్వాలన్నారు.

కాను యిక త్వరలో వివిధ నాటోరాజ్యాల అధినేతలతో సంప్రతింపబడోతున్నానని ఆయన ప్రకటించారు. ఆ తదుపరి పోలియట్ నాయకులతో సంతోషించగలనని చెప్పారు.

న్యూస్‌ప్రింట్ కోటా పెంచడం గురించి ప్రభుత్వ ఆచరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 18

న్యూస్‌ప్రింట్ కోటాను పెంచాలని "ఇండియన్" ఈస్టర్న్ వార్తాపత్రికల సంఘం కోరిన కోర్కెను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనుభాయిషా నేడు లోక్‌సభలో హేమదాసుడు అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ తెలిపారు. ఈ విషయమై వార్తాపత్రికా సంఘం చేసిన తీర్మానాన్ని చూడామన్నారు.

పెకాన్‌కి అనుకూలంగా అర్జెంటైనాలో సార్వత్రిక సమ్మె

బ్యూనోఎయిర్స్, డిసెంబరు 18

మాజీ అధ్యక్షుడు పెరాన్‌ని బలపరుస్తూ అర్జెంటైనాలో 48 గంటలు దేశ వ్యాపిత సమ్మె జరిగింది. దేశంలోని పారిశ్రామిక ప్రాంతాల్లో సమ్మె బాగా జరిగిందని అధికారులు కూడ ఒప్పుకుంటున్నారు. తక్కిన చోట్ల బాగా జరగ లేదని వారి వ్యాఖ్యానం.

లాకమిషన్ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 17

ప్రస్తుత లా కమిషన్ గడువును మరో 3 నెలల్లు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

నేడు వినోదయ రంగం

మహారాష్ట్రలో గుత్తపద్ధతిని ఆహార ధాన్యాల సేకరణ ప్రగతిశీలవిధానం

ఆహార రంగములో క్లిష్టపరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చిన మనదేశంలో అటు ప్రజలకు గిట్టుబాటుకాగల ధరలు, ఇటు ప్రజలకు నిరంతరాయంగా ఆహార ధాన్యాల సరఫరా జరుపుతూ ప్రభుత్వము తీసుకోవలసిన తక్షణ కార్యములో ముఖ్యమైనవి. అటు వ్యవసాయదారునికి, ఇటు సామాన్య మానవునికి ఉపయోగకరముగా వుండే ఏదర్యనైనా ప్రజలు హర్షిస్తారు; ఆదరిస్తారు.

ఈ విషయములో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు అనేక దర్యాప్తు తీసుకొంటున్నాయి. ఇటీవలి ప్రభుత్వమే ఆహార ధాన్యాలను సేకరించే పద్ధతిని ప్రవేశపెట్టిన మహారాష్ట్ర ప్రభుత్వం ఒక సూచన విధానానికి నాంది పలికింది అని చెప్పవచ్చును. దీని వలన ప్రజలకు వేగముగా, న్యాయమైన ధరకు ఆహార ధాన్యాలు లభించగలవని ఆశించవచ్చును.

ప్రస్తుత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనడానికి అనువుగా ఈ రాష్ట్ర ప్రధాన ఆహార పదార్థమైన జొన్నను సేకరించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.

సముచితమైన చర్య

ప్రభుత్వ ఏజన్సీల ద్వారాగాని, లేక ప్రభుత్వమునే నామినేట్ చేయబడిన వ్యక్తుల ద్వారాగాని ఈ పద్ధతి ప్రకారం ఆహార ధాన్యాలు సేకరించబడతాయి. దీనివలన అధిక లాభాలను కోరే వ్యాపారస్తుల కోళ్ళం లేకుండా చేయబడుతుంది. కొద్ది రోజులుగా ఇబ్బందిపడే స్వల్పాదాయదారులకు వ్యతిరేకముగా దేశవ్యాప్తమైన ఆందోళన కొనసాగుతుంది. దీని ఆక్రమకర్యలను అరికట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో దర్యాప్తు తీసుకొంటున్నాయి. ప్రభుత్వమే గుత్తపద్ధతిని ఆహార ధాన్యాలను కొనుగోలు చేయడం ముఖ్యమైనది. మన సుందరమూ హృదయ పూర్వకముగా హర్షించదగినదేను.

మహారాష్ట్రములో పూనా, అహ్మద్‌నగర్, రత్నగిరి జిల్లాలలో జొన్నలు అరకోటి, రత్నగిరి జిల్లాలో 80 లక్షల జొన్నలు మిగిలి ఉన్నట్లు అంచనా. ఈ మిగులు జొన్నలను మహారాష్ట్ర ప్రభుత్వమే మహారాష్ట్ర స్టేట్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ద్వారా కొనగలదు. ఈ సొసైటీకి ఈ కొనుగోలుకు కావలసిన ధనము, సమకూరుతుంది. ప్రభుత్వ పోలీసు పర్యవేక్షణలో ఈ కొనుగోలు జరుగుతుంది.

గుత్త పద్ధతిని ఈ కొనుగోలు విధానాన్ని ప్రకటించడానికి ముందే మహారాష్ట్ర ప్రభుత్వం జొన్నలు, ధాన్యం, గోధుమల విషయములో వ్యవసాయదారులకు గిట్టుబాటు అయే ధరలను ప్రకటించింది. రైతులు క్రమక్రమ తగిన ప్రతిఫలాన్ని పొందడానికి, మధ్య దళారీలు రైతులను పీడించి లాభములను పొందకుండా అరికట్టడానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఈ చర్యలను తీసుకొన్నది.

ఆహారధాన్యాలకు తగినధర గిట్టుబాటు కాకనే రైతులు ఆహారధాన్యాలను అమ్మడం వాణిజ్యపు ఎదలను పందించడం ప్రారంభించారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో ఇలాంటి అనాగరిక అనవసర అనవసరమైన తప్పులను ఈ ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఈ విధముగా ఈ ప్రభుత్వము తీసుకొన్న చర్యలు ప్రశంసనీయమైనవి.

సంపకంచే సేపద్ధతి

ఈ సొసైటీద్వారా కొనుగోలు చేయబడిన ఆహారధాన్యాలను సరఫరాక్రయశాలలద్వారాను రాష్ట్ర ప్రభుత్వం తగిన ధరలకు అందజేయడానికి శక్తి వంచన లేకుండా కృషి జరుగుతుంది.

ఈ విధముగా సేకరించిన ఆహార ధాన్యాలను విడుదలచేయడానికి కావలసిన గిడ్డంగుల నిర్మాణ కార్యక్రమాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం తగు దర్యాప్తులను తీసుకొంటూ గడచిన రెండుమూడు సంవత్సరాలలో ప్రభుత్వ అధీనములోవున్న, అద్దెకు ఇవ్వబడిన ఆహారధాన్యాలను నిలువచేసే గిడ్డంగుల సంఖ్య 600 నుండి 700 కు పెరిగాయి. ప్రస్తుతం ప్రభుత్వ సహకార సంఘాలు, ఇతర గిడ్డంగి సౌకర్యాలు లేని ప్రాంతాలలో ఒక్కొక్కటి 5000 బస్తాలు నిలువచేసే సౌకర్యము గలిగిన 340 గిడ్డంగులను నిర్మించడానికి నిర్ణయించబడింది. సేకరించబడిన భూమి రవాణాపాలు తగు కార్యక్రమాన్ని అమలుపరచడానికి రు.2,50 కోట్లు అప్పు అవుతుందని అంచనా వేయబడింది. దీనిలో సగం అప్పును కూడా ప్రభుత్వం భరిస్తుంది. ఈ కార్యక్రమం ఒక లోనికి తీసుకొని రాబడటమే కాకుండా బ్లాక్ మార్కెట్‌కు కూడా స్వస్తి చెప్పబడుతుంది. అవిరళముగా అందవలసిన ప్రాంతంలో జొన్నలు తిండికై ఉపయోగించుకొనే వారికి క్వింటాలు ఒక్కింటికి రూ 52- 53 కు; ఇతర ప్రాంతాలలో క్వింటాలు ఒక్కింటికి రూ 59 లేక 60 కి అరిస్తాయన్నమాట.

రాష్ట్రములో జొన్నలు వండే సుమారు 800 శీ ద్రాలలో సేకరణ జరుగుతుంది. ఈ కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వము, మార్కెటింగ్ సొసైటీ కలిసి ఎన్నుకొంటాయి. తరచిరముగా కొనబడిన ధాన్యాలను విడుదల చేయడానికి గిడ్డంగుల సౌకర్యం కూడా కలిగింపబడుతుంది. వీటిలో నిలువచేసిన ఆహార ధాన్యాలు వెంటనే సరఫరా చేయడానికి, ముందు అవసరాలకు సిద్ధముగా వుండడానికి ఉపయోగపడతాయి.

సముచితమైన చర్య

ప్రభుత్వ ఏజన్సీల ద్వారాగాని, లేక ప్రభుత్వమునే నామినేట్ చేయబడిన వ్యక్తుల ద్వారాగాని ఈ పద్ధతి ప్రకారం ఆహార ధాన్యాలు సేకరించబడతాయి. దీనివలన అధిక లాభాలను కోరే వ్యాపారస్తుల కోళ్ళం లేకుండా చేయబడుతుంది. కొద్ది రోజులుగా ఇబ్బందిపడే స్వల్పాదాయదారులకు వ్యతిరేకముగా దేశవ్యాప్తమైన ఆందోళన కొనసాగుతుంది. దీని అక్రమ కర్యలను అరికట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో దర్యాప్తు తీసుకొంటున్నాయి. ప్రభుత్వమే గుత్తపద్ధతిని ఆహార ధాన్యాలను కొనుగోలు చేయడం ముఖ్యమైనది. మన సుందరమూ హృదయ పూర్వకముగా హర్షించదగినదేను.

మహారాష్ట్రములో పూనా, అహ్మద్‌నగర్, రత్నగిరి జిల్లాలలో జొన్నలు అరకోటి, రత్నగిరి జిల్లాలో 80 లక్షల జొన్నలు మిగిలి ఉన్నట్లు అంచనా. ఈ మిగులు జొన్నలను మహారాష్ట్ర ప్రభుత్వమే మహారాష్ట్ర స్టేట్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ద్వారా కొనగలదు. ఈ సొసైటీకి ఈ కొనుగోలుకు కావలసిన ధనము, సమకూరుతుంది. ప్రభుత్వ పోలీసు పర్యవేక్షణలో ఈ కొనుగోలు జరుగుతుంది.

గుత్త పద్ధతిని ఈ కొనుగోలు విధానాన్ని ప్రకటించడానికి ముందే మహారాష్ట్ర ప్రభుత్వం జొన్నలు, ధాన్యం, గోధుమల విషయములో వ్యవసాయదారులకు గిట్టుబాటు అయే ధరలను ప్రకటించింది. రైతులు క్రమక్రమ తగిన ప్రతిఫలాన్ని పొందడానికి, మధ్య దళారీలు రైతులను పీడించి లాభములను పొందకుండా అరికట్టడానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఈ చర్యలను తీసుకొన్నది.

ఆహారధాన్యాలకు తగినధర గిట్టుబాటు కాకనే రైతులు ఆహారధాన్యాలను అమ్మడం వాణిజ్యపు ఎదలను పందించడం ప్రారంభించారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో ఇలాంటి అనాగరిక అనవసర అనవసరమైన తప్పులను ఈ ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఈ విధముగా ఈ ప్రభుత్వము తీసుకొన్న చర్యలు ప్రశంసనీయమైనవి.

పంపకంచే సేపద్ధతి

ఈ సొసైటీద్వారా కొనుగోలు చేయబడిన ఆహారధాన్యాలను సరఫరాక్రయశాలలద్వారాను ప్రజలకు పంపిణీచేస్తారు. దీనికిగాను ప్రస్తుతం రాష్ట్రములో వున్న 16,000 సరఫరా క్రయశాలలను ఇవి దేశములోని ఏ ఇతర రాష్ట్రములోని సరఫరా క్రయశాలల సంఖ్య కంటే హెచ్చు. అవసరమైతే రెట్టింపునకు అంతకంటే ఎక్కువగాను పెంచుతారు. మహారాష్ట్రలో జొన్నలు ప్రధాన ఆహారముగాగల జనసంఖ్య హెచ్చు కనుక మారుమూల గ్రామాలకు కూడా వీటి పంపిణీ పథకమును జరుగుతాయి కనుక ఈ దర్య తీసుకొనబడుతుంది. ఈ విధముగా సేకరించిన ధాన్యములో కొంత భాగం ముందు అవసరాలకు కూడా జాగ్రతచేయబడుతుంది

అదనపు పంట 6.50 లక్షల టన్నులను లక్ష్యాన్ని చేరుకొనడానికి శక్తివంచన లేకుండా కృషి చేయబడుతుంది. ఆ విధముగా ఆహార

బంజర్లపై వేసిన అధిక పెనాల్టీలు

రద్దుచేయాలని కావలి తాః కమ్యూనిస్టు సమితి డిమాండ్

కావలి డిసెంబరు 14

"నెల్లూరు జిల్లాలో అన్ని తాలూకాలలోను విశాలమైన ప్రాంతాలలో నివసించేవారు ప్రజలు అనేక యిక్కట్లకు ఓర్చి బంజర్లు సాగు చేయబడుతున్నారు. వెరుపు పోరంబోకులు, అడవికి ఉపయోగములేని పోరంబోకులు, సాగుకు లాయకైన అనేక రకాల పోరంబోకులు చాలాకాలముగా సాగుచేయబడుతున్నారు. గత పనిలో ఈ సాగులపై విధించిన పెనాల్టీలు విధించారు. 410 శీ. ఓసు అనుసరించి వీటి నక్కిమన్‌లేని సాగులనే పేరయరం 1-శీ. రు 200 దాకు పైగా అవ రాదాలు విధించారు పై శీ. ఓ. ప్రకారము 400 రూపాయలు వరకు విధించే అవకాశమున్నది. ఈ దారుణమైన పెనాల్టీలు చెల్లించలేనని జమీందారులు ఆరుగువందర్యములోను జిల్లాలో పడదికుప్పులనుండే బంజరు సాగు దార్లు పెనాల్టీలు రద్దుకు ఆందోళన చేశారు. కాని ప్రభుత్వం అరికోర్కత్తిని ప్రోత్సహించడంవలన ఈ తరుణములో విపరీతము అవరాధాలు విధించింది. ప్రధానముగాకోవూరు, నెల్లూరు తాలూకాలలోను దొరికిన వస్తువులపై జప్తులు చేస్తున్నారు. కాని వ్యవసాయ కార్మికులకు పనులులేక విపరీతమైన దరంలో జీవిస్తున్నారు. ఇటువంటి సమయంలో ఈ జప్తుల సాగించడం అన్యాయము. ఈ విషయమై అఖిలపక్ష ఆందోళన జరపడం ఏర్పాటు చేస్తున్నది. కాంట్రాక్టుపద్ధతిని రద్దుచేయడంకొని 419వ ఓసు రద్దు చేయాలని అవరాధాలు రద్దు చేయాలి. జప్తులు వెంటనే ఆపివేయండి" అని నెల్లూరు జిల్లా కావలి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం తీర్మానించింది.

అలాగే తీర్మానాన్ని భూములను ఈ జిల్లా కొంగింపదాలని వాటిని రెగ్యులర్ అయ్యేటట్లు చేర్చి దర్యాప్తు తీసుకోవాలని కోరారు.

నెల్లూరుజిల్లా కావలి తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం కావలిలో డిసెంబరు 6 వ తేదీన శ్రీ మద్దినేని వెంకట సుబ్బయ్యగారి అధ్యక్షతన జరిగింది. సమావేశ ప్రారంభంలో కావలి తాలూకా అక్కచెల్లి గూడూరు గ్రామ కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ మెల్లూరి

ప్రభుత్వ వ్యాపారం నేడు తప్పనిసరి

పిఠాపురంలో కమ్యూనిస్టు నాయకుల ప్రసంగం

పిఠాపురం, డిసెంబరు 14

కూర్చు గోదావరిజిల్లా పిఠాపురంలో ఆహార సమస్యగూర్చి శ్రీ అరిగెం వెంకటరమణగారి అధ్యక్షతను ఇటీవల బహిరంగ సభ జరిగింది. సభకు సుమారు వెయ్యిమంది ప్రజలు హాజరైనారు. తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ మొగలి సూర్యారావు-దు మాట్లాడుతూ, నేటి మానవకల్పితమైన కరువు విరుగరుగా ధ్యాంకులను జాతీయం చేయాలనీ, ఆహారధాన్యాల దోకు వ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించాలనీ, విదేశీ పెట్టుబడులను జాతీయంచేయాలనీ, ఎక్కువగా పారదిపోయిను స్థానంచినమర్దవంతమైన ఆహార ధాన్యాల వంపిణీని చేపట్టాలనీ కోరాడు.

కార్మికనాయకులు శ్రీ యర్రమిల్లి నరసింహారావుగారు మాట్లాడుతూ, పన్ను అనవుతో తిప్పేసింపల కరువుతో కార్మికులూ, మధ్య తరగతి నైతాంగమూ, చిన్న ఉద్యోగులూ కటకటలాడి పోతున్నారన్నాడు. తర్వాత శ్రీ అప్పలూరి సుబ్బారావు, శ్రీరంగనాయకులుగార్లు మాట్లాడారు.

శ్రీరాములుగారి మరణం పట్ల తమ గాఢ సంతాపాన్ని తెలియజేశారు.

కార్యదర్శి శ్రీ పేకు కాపిగాడు ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు 10 వ మహాసభను గూర్చి, తాలూకా పార్టీ నిర్మాణ పరిస్థితులను గూర్చి, వివరించారు. పిఠాపుర తాలూకా కమిటీ సభ్యులు కూడ పార్టీ నిర్మాణ ఎదిస్థితులను, ఆర్థిక పరిస్థితులను గూర్చి చర్చించి సూచనలు చేశారు.

రిసెంబరు నెలాఖరుకు 300 రూపాయల పార్టీకి వసూలు చేయాలని నిర్ణయించారు. 1985 సంవత్సర జనవరి నెల నుండి పార్టీకి మామూలు నిధిని వసూలు చేయాలని తీర్మానించారు. అప్పటి కప్పుడే సమావేశములో రు. 47 లు వాగ్దానాలు వచ్చాయి.

తాలూకాలోని ఆహారసమస్యలైన వరి, జొన్న, అరుకు బాగా దెబ్బతిన్నవని, 80% గ్రామాల్లో ముక్కా బియ్యపుకలినవనీ, దాటు మాటున రూపాయకు కేజు బియ్యం అమ్ముచున్నారనీ, తిండిగింజల దొరకక ప్రజలు కైపు నానాతంటాలు పడుతుంటే క్షేత్రపనుకు నిర్బంధం చేయబడినవని మరొక తీర్మానంలో పేర్కొన్నారు. బకాయిస్తులు ఒకే ఒక వాయిదాలో చెల్లించమని గ్రామాధికారులు నానా హంగామా చేస్తూ అనేక గ్రామాల్లో పైన్లు జప్తు చేశారనీ పలువురు తమ గోడు వెళ్లబుచ్చారనీ, మార్చి, ఏప్రిల్ నెలల్లో వసూళ్లు చేయాలని కోరారు.

పంజాబు లేఖ:

పెచ్చు పెరుగుతున్న కాంగ్రెస్ ముఠాల కీచులాటలు

బలం పుంజుకుంటున్న కైరాన్ ముఠా

పంజాబ్ కాంగ్రెస్ పార్టీలో కలతలు నానాటికీ తీవ్రరూపం దరిస్తున్నాయి. మధ్యప్రదేశ్ అనుయాయులు, రాష్ట్ర పార్టీ నాయకత్వం మధ్య పర్యర్థం క్రొత్తరూపం దరిస్తున్నాయి.

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వర్దాన్ కైరాన్ అనుయాయుల చేతుల్లో వుంది. రాష్ట్ర మంత్రివర్గ అభీలాషు గాని, అధిష్ఠానవర్గం ఒత్తిళులవలనగాని లెక్కచేయనట్లు తన అనుయాయులైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులకు కైరాన్ నూనెన చేసినట్లు కాకుండా పరిశీలకులు చెప్పుకుంటున్నారు.

రాష్ట్రపార్టీ నాయకత్వం తన మంత్రివర్గంతో సహకరించి ఎదిచేయట లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి రామకిషన్ ఒకసారి ఫిర్యాదు చేస్తూనున్నారు. ఈ ఫిర్యాదులు నర్వాబద్ధమని, అదునుచూచినట్లు "ఎలేదరా" రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కరణ్ దయాల్ తిప్పకొడ్తూ ఉన్నాడు. వచ్చేవారాల్లో ఆయన ఢిల్లీకి వెళ్లి స్వస్థంగా వెలడిస్తానని, రాష్ట్ర మంత్రివర్గాన్ని వ్యతిరేకించి బహిరంగంగా వ్యవహరించడంలేదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

తన అనుయాయులవలనున్న 'పియాని దునియా' అనే రాజకీయ వార పత్రికలో ఒక వ్యాసం ప్రచురించి, శ్రీ కైరాన్ 'దాటు మాటలా గొడిగే వద్దనికి' అని చెప్పాడు. రామకిషన్ మంత్రివర్గంపై బహిరంగంగా కత్తిగట్టి దుష్ప్రచారానికి కైరాన్ ముఠా 'ఆయా'లపేటిట పూర్తయిందనే ఇక్కడిరాజకీయ పరిశీలకులన్నారు.

కైరాన్ తన వ్యాసంలో అధిష్ఠానవర్గాన్ని దుయ్యబట్టాడు. "ఈనాటి పెద్దమనుషులకు చెప్పదుమాదలం, పొగడ్తలను విరజాలికి తప్పితే, తక్షణ సమస్యలను ఎదిరించి పరిష్కరించడానికి వ్యవధి దొరకలేదని "కైరాన్ వ్యాఖ్యానించాడు. కైరాన్ ఎంతవరకు పోయారంటే, రాష్ట్ర సంరక్షణ మోసపెట్టగలరో వవలసినంత కలిందారని అనే స్థాయిలో విమర్శన సాగించాడు.

వర్దాన్ కైరాన్ వివరిత తూ'కొత్త నవల్'కు దాలా 'ప్రాధాన్యం' 'ప్రాముఖ్యం' గలదని పరిశీలకులు భావిస్తున్నారు. కేంద్ర నాయకులపై దాదాపు బహిరంగంగా ప్రారంభించడం ద్వారా, రాష్ట్ర పార్టీ నాయకత్వంలోని తన అనుయాయులకు 'హెచ్చరిక' చూపెడుతున్నాడని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు. ప్రస్తుతం పంజాబ్ రాష్ట్రపార్టీలో నిర్మాణ సమస్యలపై అధిష్ఠానవర్గం కుస్తీపట్లు పడుతున్నది. ఆ సమస్యలపై అధిష్ఠాన వర్గంలో భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి. ఇదిమంచిఅవకాశమని కైరాన్ భావన. ఇలాంటి మంచి అవకాశాన్ని విడిచిపెట్టడం 'బుద్ధిహీనత'గా భావించి కైరాన్‌కు అందుకే తన అనుయాయులతో సహా అధిష్ఠానవర్గంతోనూ, రాష్ట్రమంత్రి వర్గంతోనూ బహిరంగ సవాలు తలపడుతున్నాడు కైరాన్.

కేంద్ర నాయకత్వంపై ఒత్తిడి తీసికొని వచ్చి తమ 'ఆర్కెస్ట్రా' పాడించుకోవటానికి కైరాన్ ముఠా తీవ్రప్రయత్నాలు కావిస్తున్నది. ఇతర రాష్ట్రాలలోని "తిరుగుబాటు కాంగ్రెస్" వాదులవలె ఈ రాష్ట్రంలో తమ కార్యవ్యవహరిస్తున్నది.

దాసకమిషన్ నివేదికవలికంగా జనవరి నుండి, ఇతర వర్గాలనుండి కైరాన్ గెలుచేయబడిన పదులకాన్ని పునర్యుద్ధాటించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్నిరాష్ట్ర హోంశాఖామంత్రి శ్రీ దర్బారీసింగ్ నాయకత్వంలో మంత్రివర్గముతో వచ్చి వచ్చి విజ్ఞప్తులు చేస్తున్నది.

ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్ ఢిల్లీకి వెళ్ళినపుడు, కృష్ణస్వామి సిపాయ్సుల సమస్యలు, కడిన దర్యాప్తు తీసుకోవలసిన విషయాన్ని గురించి దర్యాప్తుజరిపారని అధిష్ఠాన వర్గాల ద్వారా తెలుస్తున్నది. కృష్ణస్వామి సిపాయ్సుల ప్రకారం కడినదర్యాప్తు తీసుకోవలసిందే "కైరాన్ పనిపట్టటమే

వర్దాన్ కైరాన్‌పై కొన్ని దర్యాప్తులు తీసుకోవాలనికూడా కేంద్ర నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

రాష్ట్రంలో అంతర్గత సమస్యలు వచ్చిందని కైరాన్ తన అనుయాయులకు బహిరంగంగా చెప్పటంతో అధిష్ఠానవర్గం సంతృప్తిపడి మాజీ ముఖ్యమంత్రిపై ఎట్టి దర్యాప్తు తీసుకోవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆదేశించింది. కాంగ్రెస్ కొద్ది తరతరం తగ్గితే వచ్చే ఇబ్బందులు తప్పవని అధిష్ఠానవర్గం అభిప్రాయపడుతున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

అయితే ఇక్కడ ఒక చిక్కు కూడా వచ్చి పడిందట. దూపూర్ కాంగ్రెస్ మహాసభ వరకు ఈ సమస్యను వాయిదా వేయాలని అధిష్ఠాన వర్గంలోని కైరాన్‌ను బలపరచే వారు భావిస్తున్నారట. ఆ విధంగా కైరాన్ తన ముఠాను బలపరచేందుకు కావలసిన కాలవ్యవధిని ప్రసాదించాలని ఈ మహాశయుల అభిప్రాయం

ఇకర రాష్ట్రాలలో కాంగ్రెస్ చాదులమధ్య ఏర్పడిన తుమ్ములాటలు నర్దటంలో అధిష్ఠాన వర్గం అవలంబించిన వైఖరినే పంజాబ్‌లో హాడా అనుసరించాలని పీరి వాదన. అధిష్ఠాన వర్గంలో ఈ అభిప్రాయం వెలువడగానే ఇక్కడి మఠాలలో గూడా కైరాన్ ముఠా దన్నుగా ఆ వాదనను లంకించుకొని ప్రచారం చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలలో ఇంకా అధ్వాన్నంగా. బయటపడి, వెదవులకోసం కాంగ్రెస్‌లోని ఇరు పక్షాలు కొట్లాడుకుంటుంటే 'సామరస్య దోరణి'ని ప్రదర్శించి పరిష్కరించుకోక్కడ్డాని ప్రయత్నించే అరిష్ఠాన వర్గం మంజూర్‌లో ఆ పైకిరి ఎందుకనవి అనవలసిందే! తమ్ముళ్లను ప్రత్యేక దృష్టితో ఎందుకు చూడాలి అని దయాయిస్తున్నాడు కైరాన్ అనుయాయుడు.

ఈ రెండు ఉన్న ఎన్నికల పూర్తయేవరకు వర్దాన్ కైరాన్ పర్యటనలు పరిశీలిస్తూ ఉంటే, ఎన్నికల అనంతరం ఆయన మీద దర్యాప్తు తీసుకోవాలని అధిష్ఠాన వర్గం అభిప్రాయపడుతున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

అయితే ఇక్కడ ఒక చిక్కు కూడా వచ్చి పడిందట. దూపూర్ కాంగ్రెస్ మహాసభ వరకు ఈ సమస్యను వాయిదా వేయాలని అధిష్ఠాన వర్గంలోని కైరాన్‌ను బలపరచే వారు భావిస్తున్నారట. ఆ విధంగా కైరాన్ తన ముఠాను బలపరచేందుకు కావలసిన కాలవ్యవధిని ప్రసాదించాలని ఈ మహాశయుల అభిప్రాయం

ఇకర రాష్ట్రాలలో కాంగ్రెస్ చాదులమధ్య ఏర్పడిన తుమ్ములాటలు నర్దటంలో అధిష్ఠాన వర్గం అవలంబించిన వైఖరినే పంజాబ్‌లో హాడా అనుసరించాలని వీరి వాదన. అధిష్ఠాన వర్గంలో ఈ అభిప్రాయం వెలువడగానే ఇక్కడి మఠాలలో గూడా కైరాన్ ముఠా దన్నుగా ఆ వాదనను లంకించుకొని ప్రచారం చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలలో ఇంకా అధ్వాన్నంగా. బయటపడి, వెదవులకోసం కాంగ్రెస్‌లోని ఇరు పక్షాలు కొట్లాడుకుంటుంటే 'సామరస్య దోరణి'ని ప్రదర్శించి పరిష్కరించుకోక్కడ్డాని ప్రయత్నించే అధ

రేడియో

ఆదివారం, డిసెంబరు 20
శక 1886 ★ మార్గశిర 29

విజయవాడ

357.1 మీ (840 కి.హెర్ట్జ్)

ఉదయం: 6.30 సుప్రభాతం, తిరుప్పావై; కన్నడం- ప్రసార విశేషాలు; 6.40 అం. వా. 6.45 భక్తిరంజని - ఆదిశంకర దిగ్విజయాలు మృత్యుంజయస్తోత్రం. 6.55 సూక్తిముక్తావళి. 7.0 తె. వా: 7.15 సంగీత కథన. 7.30 వేద పఠనము; 7.45 సుప్రభ సంగీత; 8.00 అం. వా: 8.15 ప్రాంతీయ 8.30 హాంబెల్లి; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 దాసరి కృష్ణమూర్తి; 1.00 కంగనపల్లి; 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

3.00 యువకవుల సంగీత కార్యక్రమం; 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6.00 స్థానిక ప్రకటనలు; 6.05 ప్రాం. వా: 6.15 వ్రస్తుతాంశం; 6.20 గ్రామ్ఫోనులు; 7.00 తె. వా: 7.15 గ్రామ్ఫోనులు; 7.30 పిల్లల సంగీతం; 7.45 మన నెడు త్కాన్న సమస్యలు - ప్రసంగం; 8.00 వేణువు; 8.15 వ్రస్తుతాంశం; 8.00 అం. వా: 9.15 ఆంగ్లములు; 9.25 విరామ సంగీతం; 9.30 వాద్యసరిచయం; 9.45 అరిజన సంగీతం; 10.00 దాసరి కృష్ణమూర్తి; 10.35 వాణీ కరుణాసూత్రం, సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - ఎ

495.4 మీ (740 కి.హెర్ట్జ్)

ఉదయం: 6.30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6.40 అం. వా: 6.45 భక్తిరంజని- మి. కిలే; 6.55 సూక్తిముక్తావళి; 7.0 తె.వా: 7.15 సంకీర్తనం; 7.08 మి. కిలే; 7.45 సుప్రభ సంగీత; 8.00 అం. వా: 8.15 లలిత సంగీతం; 8.30 మరాటీ శ్రోతలకు; 9.00 బహ్రేం కేలియే; 9.30 కన్నడ శ్రోతలకు; 10.00 హిందీలో కదలిక కార్యక్రమము; 11.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 10 25 క్రికెట్ సమీక్ష - ఇండియా - వెస్టిండీస్; 12.35 చిత్ర జగత్; 1.00 కంగనపల్లి; 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రాదేశిక సుగం సంగీత; 3.10 తె. వా. 2.30 క్రికెట్ సమీక్ష- ఇండియా - వెస్టిండీస్; 3.20 ప్రసార సమాప్తి.

3.30 క్రికెట్ సమీక్ష; 6.10 సమాప్తి.

సాయంత్రం: 6.00 స్థానిక ప్రకటనలు; 6.05 ప్రాం. వా: 6.15 వ్రస్తుతాంశము; 6.20 హైదా. మి. కలే; 7.00 తె. వా: 7.15 హైదా. మి. కలే; 7.30 నగర శ్రోతలకు - అందరూ అందరే - నాటిక; 7.45 హైదా. మి. కలే; 8.0 ఆంగ్ల ప్రసంగం; 8.15 చిత్ర సీమ; 8.45 ఉర్దూ ప్రసంగం; 8.55 వ్రస్తుతాంశం; 9.00 అం. వా: 9.15అం. వా: 9.30 సుప్రభ సంగీత; 9.45 ఉర్దూలో కార్యక్రమం; 10.30 అం. వా: 10.35 సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - బి

476.1 మీ (1180 కి.హెర్ట్జ్)

విశాఖపట్నం

232.6 మీ (980 కి.హెర్ట్జ్)

సాయంత్రం 6.00 నుండి రాత్రి 9.30 వరకు

39.42 మీ (7615 కి.హెర్ట్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6.30 హైదా. ఎ. వలె; 7.45 సమాప్తి.

60.12 మీ (4990 కి.హెర్ట్జ్)

8.00 హైదా. ఎ. వలె; 8.30 జయలక్ష్మి కంఠాలు; 8.50 ప్రసార సమాప్తి.

43.02 మీ (7140 కి.హెర్ట్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 10.35 హైదా. ఎ. వలె; 3.10 వయోలిన్; 3.20 హైదా. ఎ. వలె; 3.30 ప్రసార సమాప్తి.

43.02 మీ (7140 కి.హెర్ట్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 3.30 హైదా. ఎ. వలె; 3.10 సమాప్తి.

సాయంత్రం: 6.00 హైదా. ఎ. వలె; 6.20 గ్రామ్ఫోనులు; 7.00 తె. వా: 7.15 గ్రామ్ఫోనులు; 7.30 వాద్యగోష్ఠి; 8.00 హైదా. ఎ. వలె; 8.45 వయోలిన్; 8.55 హైదా. ఎ. వలె; 9.15 అంగ్లమున; 9.30 హైదా. ఎ. వలె; 9.45 సంగీతామృతం; 10.30 అం. వా: 10.35 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

311.8 మీ (1420 కి.హెర్ట్జ్)
60.98 మీ (4920 కి.హెర్ట్జ్)

ఉదయం: 6.40 అం. వా: 6.45 మంగళ గానం; 7.00 తె. వా: 7.15 సంగీతమంజరి; 7.30 కడయనల్లూర్ ఎస్. వెంకటరామన్; 8.00 అం. వా: 8.15 శాదన్వరం- మి. కిలే; 9.15 ప్రసార సమాప్తి.

311.8 మీ (1420 కి.హెర్ట్జ్)
41.90 మీ (7160 కి.హెర్ట్జ్)

మధ్యాహ్నం: 10.45 అదనియు; 11.30 కళాకంగుడు; 12.0 హిందూస్థాని; 12.30 నూర్యా కాంతి; 1.00 వాద్యగోష్ఠి; 1.30 అం. వా: 1.40 గీత మంజరి; 1.50 తె. వా: 2.00 మధురగీతం; 2.10 పాపానాశర్ - పిల్లలకు; 3.00 అరిజాతాన; 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6.30 పాశ్చాత్య సంగీతం; 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ శెలుదిగళ్; 6.30 వాకావరణ సూచన, స్థానిక ప్రకటనలు అంగ్లం; 6.30 కార్యక్రమ వివరణ- తమిళం; 6.35 అల్. పొట్రి; 7.00 తె. వా: 7.15 క్లాసికల్ - విలయ వద్యాంసుగళ; 7.30 తర్వ అమిళం; 8.30 వీణ. 8.55 వ్రస్తుతాంశం; 9.00 అం. వా: 9.15 అంగ్లమున; 9.30 పాశ్చాత్య సంగీతం; 10.35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి - జన గణ మన.

తర్వే వెల 23 నుండి విజయవాడలో ఆంధ్ర క్రైస్తవ మహాసభలు జరుగుతాయి. కాను క్రాస్తోనంబరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ఆంధ్రలో రవాణా, రేవుల, పరిశ్రమల అభివృద్ధి ముఖ్యం

తలసరి ఆదాయం పెరగడానికి, తక్షణమే కొంతఉపాధిలబ్ధికి ఇదే మార్గమని శ్రీ జె. లక్ష్మీనారాయణ చౌదరి సూచన

హైదరాబాద్, డిసెంబరు 15

ఆంధ్రదేశంలో పరిశ్రమలను, రవాణా మార్గాలను, రేవులను అభివృద్ధి చేసుకొనటం ద్వారా తక్షణమే కొంత ఉపాధి అవకాశాలను పొందే మార్గంగా ప్రభుత్వం గుర్తించి అందుకు పూనుకోవాలని నాల్గవ ప్రణాళిక ముసాయిదాపై శాసనసభ చర్చలో పాల్గొంటూ కమ్యూనిస్టు పక్షనేత శ్రీ జాగర్లమూడి లక్ష్మీనారాయణ చౌదరి సూచించారు

ఈ నెల 8 న శేషగిరి రావు గారు సభలో ఇలవంతంగా ఎక్కడ నిదుర లేవో, వున్నవో చూడమని మనం బైలదిల్లా చూసినా, అయిదవ ప్రణాళిక వచ్చేటప్పటికి నిధులపై మళ్ళీ వత్తిడి వస్తుంది. మనకు ప్రతి జిల్లాలోను ఉన్నవి. ఇంగ్లీషువారి హైమిలోని అక్కడ రెన్స్ రిపోర్టు వున్నది. కాని లోతుగా మన వారు పరిశోధన చేయడంలేదు. కాబట్టి ప్రాంతుకు సంపన్నత్తే దాలా తక్కువ సర్వంపేజ్ వంపిస్తున్నారు. మనదాంతోటుగా వందల ఆదుగులు త్రవ్వడానికిగాను రెండు మూడు డ్రిల్లింగ్ మెషీన్స్ తెప్పించాలి. ఎస్టిమేషన్స్ వేయించాలి పైకాల్యం వ్రాయించాలి. మొత్తం ఎన్ని మిలియన్ టన్నులు వున్నదో లెక్కవేయించాలి అన్ని జిల్లాలకు సంబంధించి తయారు చేయాలి ప్రతి ప్రణాళికలోను ఒక్కొక్క జిల్లాకు మనం అడిగే పరిస్థితిలో తయారుగా వుండాలి. పది లక్షల రూపాయలు ఇస్తు అయినా సరే. టూరిస్ట్ కాస్త్రాల అధ్యాన్నుగా యిన్నిడ్రిల్లింగ్ మెషీన్స్ తెప్పించి పరిశోధనలు చేయించడానికి మనం లోపం చేయకూడదు. ఈ లోపల నాలుగవ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో యిది పూర్తి చేయగలిగితే కేంద్ర ప్రభుత్వపు సహాయము, పైన్లే నిపాలకు, మన పోరాటానికి మన ఇనిజ సంపదే మనకు ఆసరాగావుంది మనలనుకూపాడుతుంది. దానిపై నవే మన పారిశ్రామికాభివృద్ధి నిలబడుతుంది అని నేను మనవి చేస్తున్నాను.

త్యాగం సామాన్యులది భోగం శ్రీమంతులది

ప్రణాళికల ఫలితాలను సమీక్షిస్తూ శాసనమండలిలో శ్రీ విజయరామరాజు విమర్శ

హైదరాబాద్, డిసెంబరు 15

నాల్గవప్రణాళిక ముసాయిదాపై శాసన మండలిలో జరిగిన చర్చలలో పాల్గొంటూ ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ వి. విజయరామరాజు గారు, ప్రణాళికల పరిణామ వివరణకుచూస్తే "త్యాగం సామాన్యులది. భోగం శ్రీ మంతులది"గా దేలుతున్నదని సమీక్షించారు. రాయలసీమ పట్ల నిర్లక్ష్య వైఖరిని అందించారు.

శ్రీ వి. విజయరామరాజు ప్రసంగ సారాంశమిది:

నాల్గవ ప్రణాళిక ముసాయిదాపై వివరణ యిస్తూ ఆర్థికశాఖామాత్రి చేసిన ప్రసంగాన్ని శ్రద్ధగాను, అసక్తిగాను విన్నాను. ఉస్మానియా వైద్యశాలలో ఒక స్త్రీ మరణించిన ఉదంతాన్ని గురించి జరిగిన దర్యాప్తు వివరణ పుస్తకంలో పాల్గొంటూ, ముఖ్యమంత్రి ఆంధ్రదేశ లోగల దాక్టర్లకు చేసిన విజ్ఞప్తిని విన్నాను. మన పల్లెలన్ని పెంపొందించుకోవాలని వారు చేసిన అవేదన నాహృదయాన్ని విజ్ఞప్తి అందరి ప్రశంసలను అందుకున్నది. ఆంధ్ర దేశానికి, ఆంధ్ర ప్రజలకు సేవ చేద్దామన్న ఉద్దేశం వీరికి ఉన్నట్టువారి ఉపన్యాసాలు స్పష్టంచేస్తున్నాయి కాని ఆచరణలో పరిణామం కన్పించడంలేదు. ఎందుకిలా జరుగుతున్నదో అర్థం పరిశీలన చేసుకోవాలని నేను మనవి చేస్తున్నాను.

మూడవ ప్రణాళిక చివరి సుద్దంలో నేడు మన మున్నాం. నాల్గవ ప్రణాళిక ప్రాంగణంలో అడుగు పెట్టబోతున్నాం మూడవ పంచవర్షప్రణాళికలు అమలు జరిగిన తర్వాత ప్రజలకు ప్రభుత్వం చెప్పుతున్నది మరికొంత కాలం ఓర్పు వహించండి. త్యాగాలు చేయాలని. ప్రజలు మరికొంత కాలం ఆగుతారు. కాని ఎంతకాలం ఓర్మి వహించాలో దాని తెలుసుకోగోరుచున్నారు. సామాన్యుల సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం పాటు పడుచున్నదని అనడం వెంట వయవిస్తున్నదన్న విశ్వాసాన్ని కల్గించాలని వారు కోరుచున్నారు. ఇది చాల సహజమైన కోర్కె. న్యాయమైన కోర్కె. ప్రజలు వేస్తున్న ఈ ప్రశ్నకున మాధానం చెప్పడం ప్రభుత్వం బాధ్యతయైయుంది.

పెరిగిన జాతీయాదాయం సామాన్య ప్రజలవద్దకు రాలేదని అంగీకరించాం. మూడు ఎకరాల భూముండగల రైతులకు ఏవో చిన్న మినహాయింపులు యివ్వాలన్న కోర్కెను చిన్నచేసి తిరస్కరించాము. అదనపు భూమి కల్గుతున్నదని విధించాము. కాని నాల్గవ ప్రణాళిక అంతకాకి సామాన్యుని జీవితం పెరుగుతు వస్తుందగానీ ఓర్పువహించాలని ప్రభుత్వంచెప్పన్నది.

ఓర్పు వహించాలని చెప్పినపుడు ప్రజలు చట్టాలు కలియజూస్తారు. వందలకొలంది జీతం వస్తున్నా అంతం అవ్వనిదే మందులివ్వని డాక్టరు గుర్తుకు వస్తారు. మనం ఓట్లు యిచ్చిన ఎంపిక యం. యల్. ఎ. లకు, యం.యల్.సి లకు 150 నుండి 200 రూపాయలకు వేతనం హెచ్చింపన్న విషయాన్ని మ్యురణకు తెచ్చుకుంటారు. అటుపైన మంత్రులపైన వారి దృష్టి మరలుతుంది.

కాంగ్రెస్ పాలనలో సామాన్యుల బాధలు

తనకొరుకంత వయసువాడే ఆ త్యాగముంటుని కొడుకు పట్నంలో చదువుచున్నాడని. తన కొడుకు రాత్రింబవళ్ళు పనిచేసినా పొట్టగడువ లేదన్న విషయాన్ని ఆలోచన కలిగి తెచ్చుకుంటాడు. తన ఇల్లు కాకట్టులోవుంటే - ప్రక్కనేగల మరియొకటి ఇల్లు అంతస్తుపై అంతస్తు పెరుగుతుండడం చూస్తాడు. ఇవన్నీ ఆలోచించి ఓర్పువహించండి - త్యాగాలు చేయవలసింది నేను మాత్రమేనా వీరందరూ ఓపికపట్టలేరా? అని ప్రశ్నిస్తాడు. సామాన్యప్రజల ఈ దాసాకర అనుకరణాన ప్రణాళిక విజయానికి కోర్కెరగలవేమో పరిశీలించాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ ఆంధ్రప్రదేశ్ నాది. విధిక రంగాలలో నా ఆంధ్రదేశాన్ని తీర్చి దిద్దుకోవాలి: ఇందుకు నాపంతు కర్తవ్యాన్ని వెరవేర్చాలి: అన్న దీక్ష ప్రతిపౌరునిలో కల్గాలి: ఈ చైతన్యం ప్రజల్లో కల్గించడానికి అవకాశం లేక తగిలిపోయినాం.

ఉన్నితన్ కమిటీ సిఫార్సుల అమలు

కాళహస్తి తాలూకా గ్రామోద్యోగసభ తీర్మానం

కాళహస్తి, డిసెంబరు 18

"గ్రామాధికారుల వంశపారంపర్యం హక్కు- సుప్రీంకోర్టు తీర్పువలన రద్దయినది. తమిళనాడు విధ్వంసంచుటకు ఒక కమిటీని ప్రభుత్వం నియమించినది. ఆ కమిటి రిపోర్టును తిరస్కరించి ప్రభుత్వము గ్రామోద్యోగుల వ్యవస్థను యథాతథంగా కొనసాగించనట్లుగా ప్రకటించి యుండుట శోచనీయం. ఈవిధముగా పరంపర హక్కు రద్దయిన తర్వాత యథాతథంగా కొనసాగించెడమన్న అటు ప్రభుత్వము నకు గాని, బయట గ్రామోద్యోగులకుగాని శ్రేయస్కరం కాజాలదు. దీనివలన ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగం తుటుబడదమే గాక ప్రభుత్వ రెవెన్యూ ఆదాయం తగ్గిపోవుటకు అవకాశం గలదు, కనుక వున్నితన్ కమిటీ సిఫారస్సులలో కొన్నింటికి రాయలసీమ గ్రామాధికారుల సంఘం సూచించిన సవరణలతో వెంటనే అమలు సర్వవలయనని ప్రభుత్వమును కోరుతూ చిత్తూరుజిల్లా కాళహస్తి తాలూకా గ్రామోద్యోగుల సంఘ సమావేశంలో తీర్మానించారు.

చిత్తూరు జిల్లా కాళహస్తి తాలూకా గ్రామోద్యోగుల సర్వస్వత్య సమావేశం దిసెంబరు 11 వ తారీఖున కాళహస్తిలో జరిగి ది సమావేశంలో రాయలసీమ గ్రామోద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ సంజీవరావు పునర్వసిస్తూ గ్రామోద్యోగులసంఘాన్ని పటిష్టంగా నిర్మించుకోవా లన్నారు. ప్రభుత్వం ముందు గ్రామోద్యోగుల పొందాల్సిన హక్కులకొరకు పోరాడటంలోనూ మెలగాల్సిన విధానాలను గురించి వివరించారు.

జిల్లా గ్రామోద్యోగుల సంఘాధ్యక్షులు శ్రీ అనుగొండలరావు సభాధ్యక్షతవహించారు.

తాలూకా గ్రామోద్యోగుల సమాధ్యక్షులుగా శ్రీ దప్పల వెంకట సుబ్బారెడ్డి, కార్యదర్శిగా శ్రీ కె. సుందర రామకృష్ణప్పిళ్ళై, ఉపాధ్యక్షులుగా శ్రీ టి. సుబ్బరామయ్యగారిని, కోశాధికారిగా శ్రీ ఎ. సి. వెంగయ్యనాయుడుగారిని ఎన్నుకొన్నారు.

ఈ సంఘాన్ని రాయలసీమ గ్రామోద్యోగుల సంఘానికి అనుబంధించుటకు తీర్మానించారు శ్రీ అంబటి కోదండరామయ్యగారు వున్నప్పిస్తూ - గ్రామాధికారులయిన రెవెన్యూ వుద్యోగులు ప్రదర్శిస్తున్న వుదాసీనతపై ఆరిని అరిస్తూ గ్రామాధికారులకు ప్రభుత్వం ఇచ్చి వున్నటువంటి మామూలు, హక్కులనుకూడా తాలూకా స్థాయిలో రెవెన్యూ అధికారులు అతిక్రమిస్తూ విరుకుళంగా ప్రవర్తిస్తూన్న వనూక్కు చేసు లేదనే పేరుతో గ్రామాధికారులను తొలగించడం జరుగుతున్నదనీ, యీ సద్దతి తక్షణమే అరికట్టవలసిన అన్నారు.

గ్రామాధికారులు ఏదైనా పనిమీదతాలూకా ఆఫీసుకు వచ్చినపుడు అవూట కావూట పత్రాలు యివ్వకుండా దాసవిడుతూ అరమరం ఎవరైతా నెంకాళ ముందు పత్రాలను ఇచ్చి ప్యాసుచేయమని అడిగినపుడు అందుకు సంబంధించిన గుమస్తా ఏదైనా ముట్టజెప్పితే జేయడం లేకుండా చేయకుండా అవుచేయడం జరుగుతున్నదని, విధరమైన పనులతో శ్రీ కోదండరామయ్య సమావేశంలో పెట్టాడు.

తాలూకాలో 40 మంది తలారులకు జీతం యివ్వకుండా అవుజేసిన విషయాన్ని ఆయన రాయలసీమ సంఘ కార్యదర్శి శ్రీ వంజీరరావు దృష్టికి తెస్తూ, తక్షణమే వారి వారి జీతం అందేట్లు రాయలసీమ గ్రామాధికారుల సంఘం కృషి చేయాలని విన్నవించారు.

- అనంతరం క్రిందితీర్మానాలు సమావేశంద్వారా ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి.

ప్రభుత్వాధికారులు యీ తాలూకాలో చాలా మంది గ్రామాధికార్లను పనూడా పని పరిగా నిర్వహించడంలేదని దార్శి నోటీసులు యిస్తూ దాదాపుదిన వస్తాయిందు చేయడం దట్టనివిధమైన నడవడం దాన్ని గర్హించుటూ ఈ విషయంపై అధికార దృష్టికితెచ్చు నిమిత్తం రాయలసీమ గ్రామోద్యోగుల సంఘము వారిని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ తాలూకాలో సుమారు 42 మంది గ్రామ తలారులకు జీతం లేకుండా వుండటం దికిస్తూ, తక్షణమే వారి జీతం యిప్పించ వలసినదిగా ఈ సమావేశం కోరింది.

ఈ నెల 8 వ తేదీన జరిగిన మరొక జనరల్‌బాడీ సమావేశానికి తాలూకా తహసిల్దారు శ్రీ రమణారావు అధ్యక్షత వహించారు. ఆ సమావేశంలో తాలూకాలో ప్రస్తుతం కష్టకాలంగా వున్నందున పనూడా చేయడము కష్టముగా వున్నందున స్పెషల్ డ్రైవ్ జనవరి నెల అంతం వరకు ఆపుచేయ వలసినదిగా ప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానించారు.

(వి. వి.)

మదనపల్లెలో చెడిన బియ్యం విక్రయం

మదనపల్లి, డిసెంబరు 18

చిత్తూరుజిల్లా మదనపల్లెలో అధికారులు అనధికారులు కలసి, చెడిపోయిన బియ్యం సగానికి సగం కలిగాయని నిర్ణయించిన వాటిని తిరిగి అమ్ముతున్నారు. వీటిని హెల్త్ ఇన్‌స్పెక్టర్ బాగా వున్నవని సిఫారసు చేసినట్లు చెప్పుకుంటున్నారు. ఈ చెడిపోయిన బియ్యం గురించి కొందరు కాంగ్రెస్‌వారే పబ్లిక్ వర్కర్లకు ఫిర్యాదు చేసి వున్నారు. అయినా అధికారులు అంతగా పట్టించుకోనందున అవే అమ్మకం చేయబడుతున్నవి.

సాహిత్యగోష్ఠి

పొదిలకోట, డిసెంబరు 17

పొదిలకోట స్థానిక విద్యామండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన సాహిత్య సభలలో 11 వ సభ ఈ నెల 18 న జరిగింది. సభకు శ్రీ బుజబు సూర్యప్రకాశరావు అధ్యక్షత వహించారు. శ్రీ మీసాల లక్ష్మీనరసింహారావు "ప్రయాగ క్షేత్ర మాహాత్మ్యము" కావ్య పఠనము చేశారు. పశ్చాత్ శ్రీ కోడు మిల్లి వ్యాసపి రాజా "భక్తి తత్వము"పై ప్రసంగించారు.

హిందూపురం మార్కెటింగు సొసైటీ వ్యవహారాలు

విచారణకు కమ్యూనిస్టు నాయకుని డిమాండ్

హిందూపురం, డిసెంబరు 18

అనంతపురంజిల్లా, హిందూపురం తాలూకా మార్కెటింగ్ సొసైటీలో జరిగిన కొన్ని అవినీతి వ్యవహారాలపై ప్రభుత్వం తగిన దర్యాప్తు వెంటనే తీసుకొని దోషులను శిక్షించాలని కోరుతూ తాలూకా కమ్యూనిస్టుపక్షానికి కార్యదర్శి శ్రీ ఎస్. ఎర్రప్పగారు క్రింది ప్రకటన చేశారు.

"అనంతపురంజిల్లా హిందూపురం తాలూకాలోని మార్కెటింగ్ సొసైటీ పెద్దది: జిల్లాలో అన్నిప్రాంతముల కంటెను హిందూపురములో రసాయనిక ఎరువులు అమ్ముడు పోవడము చెప్పుకున్న ఇవి రైతులకుఅవసరమన్నప్పుడు దొరకడము కన్నము. ఇటువంటి పరిస్థితిలోనే వంకాయలోని మూటల(బస్తాలు)నుండి కార్యదర్శి నాయకత్వాన గుమాస్తాలు మేనేజర్లు ఒక గ్రూపుగాచేరి ఒకమూటకు 4, 5 కిలోలు తినేసేసి తమ్ముతున్నారని రైతులు ఆందోళన పడుతున్నారు. తినేసేసి ఇదేవిధముగ మిగిలిన బియ్యంగోధుమలువగ్గ రాలుకూడాకొన్నివందల బస్తాలను అమ్మివారని సొసైటీ అధ్యక్షులికి పట్టుబడిన రహస్య పుస్తకముల ద్వారా బయటపడిందని రైతుల్లో పెద్ద పుకారు వుంది.

సొసైటి కార్యదర్శి, డిప్యూటీ రిజిస్ట్రారు మొదలు డిపార్టుమెంటు ఉన్నతోద్యోగుల జేబులు నింపడము ద్వారాను, గ్రామములోని పలుకుబడిగల వ్యక్తులకు నియ్యం, గోదుమలు యారియా, సప్లయి చేయడము ద్వారాను తృప్తి పడుతూ తన పదవికి అటంకం కలిగించుకోనక దాలా నేడ్పుగా వ్యవహరించుచున్నారని ప్రజలంటున్నారు.

డిపార్టుమెంటు వారి పదారణలో దాస్తరాలు జరుగుచున్నవని తెలియుచున్నది. కాని కార్యదర్శి దాలా పలుకుబడి ప్రభావము కలవాడు. కాన డిపార్టుమెంటువారు లొంగిపోవుచున్నారని తాలూకా ప్రజలు భావిస్తున్నారు

సొసైటి అధ్యక్షునిపై అనేక విధములుగా వత్తిడివున్నదని లోగడ తనకు దొరికినకాగితపు జమరంగ విచారణలో హాజరు పరచుటకు అయిన సిద్ధముగా వున్నాడని తెలియుచున్నది.

ఇది దాలా ముఖ్యమైన సమస్య. కాన ఈ దేనును ఇంటరిమేటు బ్యూరో ద్వారాగాని, న్యాయాధీశ విచారణ ద్వారాగాని పరిశోధన జరిపి దాస్తవములు బయటపడునని కోరుతున్నాను."

ఆయుర్వేదౌషధ వినియోగ సూచికలు

ఆయుర్వేద ఫార్మశీల సంఘం ఆందోళన

విజయవాడ, డిసెంబరు 10

"ఆయుర్వేద ఔషధములు వాటినితయారు చేయు పద్ధతి, వాటి ఉపయోగములు వేల సంవత్సరముల క్రిందట ప్రాయబడి యున్నవి. ఈ ఔషధములే నేటివరకు భారతదేశమునందంతటా ప్రచారములో నున్నవి. అట్టి ఔషధములను పైద్యులు గాని, ఫార్మసీలవారు గాని తయారు చేసి వాటి వాటి ఉపయోగములను సీసాలమీద అతికించు లేబుల్సులోను, కరపత్రాల ద్వారా ప్రకటించుట అనునవి 'మాజిక్ రెమిడీస్ యాక్ట్' ననుసరించి శిక్షార్హ మగునని ప్రభుత్వం ప్రకటించడము కోపదేయము. ఇప్పు డిప్పుడే అభివృద్ధి చెందుచు ప్రచారంలో నున్న ఆయుర్వేదాన్ని, ఆయుర్వేద ఫార్మశీలవారిని యీ దట్టము ననుసరించి నిర్బంధించుటవలన ఆయుర్వేదాభివృద్ధికంటే ఆయుర్వేద విజ్ఞానమునకే దారితీయగలదని ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద ఫార్మశీల సంఘంవారు తీర్మానించారు.

అయితే ఆయుర్వేద ఔషధముల ఉపయోగము విషయములో శాస్త్రములో చెప్పబడిన వ్యాధులకు మించి అతిశయోక్తి రూపంలో ఏవిధముగా ఫార్మశీలు ప్రకటించి నప్పటికీ అట్టి వారిని శిక్షించు విషయములో తమకు ఎట్టి అభ్యంతరము ఉండదని పై ఉదహరించిన ఎత్తయములు దృష్ట్యా మాజిక్ రెమిడీస్ యాక్టులో మార్పుతీసుకొని రావలసిన భారత ప్రభుత్వము వారిని కోరారు.

ఈ సమావేశము డిసెంబరు 6 న విజయవాడ అర్బన్‌లో పేటలో శ్రీ కవిరాజ మోహన్ గారి అధ్యక్షతను జరిగినది. సుమారు 15ఫార్మశీలవారు పాల్గొన్నారు.

రిజిష్టర్డు ఆయుర్వేద, యునాని, సిద్ధ వైద్యుల నిత్యవైద్య ఉపయోగార్థమునకు తయారుచేయు ఔషధములలోనికి కావలసిన బంగారమునకు, దరఖాస్తుమీద 3 నెలల కొక పర్యాయము 50 గ్రాములకు మించని బంగారమునకు ప్రతి వైద్యునకు పర్మిట్లు యిచ్చుటకు ప్రభుత్వము నిర్ణయించినందులకు భారత ప్రభుత్వమువారిని అభినందించారు.

చిన్న చిన్న ఫార్మశీలవారు పెద్ద ఫార్మశీలవారి వలెనే మూడు సంవత్సరములకు బంగారం వాడకం వెల్లడి చూపక పోయినను రిజిష్టర్డు ఆయుర్వేద వైద్యులకు వారి వైద్యానుయోగ నిమిత్తము ఔషధములలోనికి కావలసిన బంగారమునకు పర్మిట్లు యిచ్చుపద్ధతినే చిన్నచిన్న ఫార్మశీలవారికి కూడ వారి వారి ఔషధ నిర్మాణమునకు కావలసిన బంగారమునకు ప్రభుత్వమువారు పర్మిట్లు జారీచేసి వారి వద్ద నుండి సరియైన లెక్కలు పొందవచ్చునని తప్పక వీరికి కూడా దరఖాస్తుమీద బంగారమునకు పర్మిట్లు యిస్తుందనవినదిగాను కేంద్ర ప్రభుత్వము వారికి ఏ పాత్రు చేస్తూ తీర్మానించారు, బంగారు విచ్చే విషయంలో అనుకూలమైన వద్దతులను ఉటంకించి వాటిని నివారింపగోరారు.

స్పెయిన్‌లో ఉండవలసి వస్తే రాజకీయ కారణాలను పూర్తిగా దిట్టివేయాలని స్పెయిన్ ప్రభుత్వం పదించిన వరకుకు అర్జెంటైనా మాజీ అధ్యక్షుడు పెరాన్ తలొగ్గాడు.

క్రీడలు

జీవితభీమా సంస్థకు ప్రీమియముల చెల్లింపుపై జిల్లాపరిషత్తుల వైఖరి

మహాశయా,

ఉపాధ్యాయుల జీవితభీమా ప్రీమియములు నెలజీతములనుండి మినహాయించి పనిచేసే ఆ నెలనే ప్రీమియములు మొత్తమును భీమాసంస్థకు ఉపాధ్యాయుల పాలసీల తాలూకు జమకట్టునటుల భీమాసంస్థవారు స్కీములు ఏర్పాటు చేసియుండిరి నడపు ఏర్పాటుకు జిల్లాపరిషత్‌లు కూడా అంగీకరించి పాలసీదార్లకు, భీమాసంస్థ వారికి తెలియచున్నారు.

తదనంతరం ఏర్పాటయిన సమితులుకూడా పై వాగ్దానమును అంగీకరించి, వారిజీతముల నుండి ప్రీమియములను మినహాయించుచున్నారు.

ఇటీవల భీమా సంస్థవారు పై సంస్థలనుండి వెనకటి ప్రీమియములు చక్రమముగా అందక పోవటమువల్లను పాలసీలన్నీ రద్దు అయినటుల్లను, పాలసీలు అమలులోకి రావలసి వచ్చిన బకాయి మొత్తములోను 6% శాతం వెల్లించిన పాలసీలు పునరుద్ధరణ జరుగుచున్నదని వారుపాలసీదార్లకునీతిపత్రాలనిచ్చుచున్నారు.

ఇచ్చిన నోటీసులనుబట్టి తెలియచున్నది. పై తెల్పిన విధముగా ఉపాధ్యాయుల వెనకటి ప్రీమియములు వారి జీతములనుండి పైసంస్థల వారు మినహాయించుచుండి ఈ మొత్తములను వారివద్దనే నిల్వయుంచుకొని వుండబట్టి పై తెల్పిన స్కీములద్వారా పాలసీలన్ని రద్దు అయి అమలునందుటలేక పైపాలసీదార్లు అందరకు వ్యక్తిగతముగా రక్షణగాని, వృద్ధాప్య రక్షణగాని లేక అకాలమరణము జరిగిన కుటుంబరక్షణగాని లేక జీవితభీమా సంస్థకు డబ్బు కోల్పోయి నష్టపడియ వచ్చిరి. బకాయి ప్రీమియములు పాలసీకి వుండబట్టి ఆ పాలసీ రద్దుఅయిన కారణం వల్ల భీమాఏజెంట్లకు కమిషన్‌కాక నష్టపడుచున్నారు.

పాలసీ రద్దు అయిన పాలసీదారులు పై సంస్థలను, భీమా సంస్థను, వారిచే భీమా చేయించిన ఏజెంట్లను అప్రతిష్ఠపాలు చేయుచున్నారు. కాబట్టి పై సంస్థలన్నీ వారి సిబ్బంది తాలూకు వారివద్ద నిల్వయుంచబడిన బకాయి ప్రీమియము లన్నియు త్వరలో భీమా సంస్థ వారికి చెల్లించి, పాలసీలు పునరుద్ధరించు ఏర్పాటుచేసి, పాలసీదార్లకు వారి భీమా కుటుంబములకు జీవితభీమా సంస్థవారిచే రక్షణ పొందుటకు దయయుంచి ఏర్పాట్లు చేయాలి.

భీమాసంస్థవారు యిచ్చిన నోటీసులు, ఉత్తరములు దాలాలపై పీ.ఎమ్.కింద పాలసీలు రద్దుచేయబడిన పాలసీ దార్లందరు, బకాయి ప్రీమియములు ఏవి నెలలకు మినహాయింపు అవుచుండి భీమాసంస్థ వారికి చెల్లి దబడక వారి తాలూకు సంస్థలవద్ద నిల్వయుండబడినవో, వ్యయముగా ఏవి నెలలకు చెల్లి డ వలయునో వివరముగా పై సంస్థలకు తెలియచ్చునని సవినయంగా ప్రార్థించుచున్నాను. ఇట్లు

విమ్మగడ వెంకటప్పయ్యగారు
ఏజంటు, జీవితభీమా సంస్థ, మురికిపూడి, పర్వారావుపేట తాలూకా, గుంటూరుజిల్లా.

గూడూరులో కలరా: ముగ్గురు పిల్లల మృతి

గూడూరు, డిసెంబరు 18

నెల్లూరుజిల్లా గూడూరు ఎస్. ఆర్. పి నివిహాహాలు సమీపలో 18 వ మధ్యాహ్నం ఇద్దరు పెద్దవాళ్ళకు, ముగ్గురు పిల్లలకు కలరా సోకింది. ఆ రాత్రి ఎన్నింటగంటలకు ఇద్దరు పిల్లలు గుడివెనవద్దనే దివిలోయారు ఈ దినం ఇదయం ముగ్గురిని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చిందగా ఒక పిల్ల మరణించింది. పెదవాళ్ళిద్దరూ కోలుకుంటున్నారు. గూడూరులోని ముగ్గురు కాల్వలు బహిరంగా తయారైనవి.

విశ్వోదయ నాటక కళా పరిషత్ నాటక, నాటికపోటీలు

నెల్లూరు, డిసెంబరు 14

నెల్లూరు శ్రీలలితకళా నిలయంరిజిస్టర్ వారి యాజమాన్యమున విశ్వోదయ న

దక్షిణ మధ్యస్త రైల్వే మండలం ఏర్పాటు

సికింద్రాబాద్ కేంద్రంగా నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

విజయవాడ, షోలాపూర్, సికింద్రాబాద్ డివిజన్లతో ప్రత్యేక రైల్వే మండలాన్ని ఏర్పాటు చేయడానికి సికింద్రాబాద్‌ను కేంద్రం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

ఈ కొత్త మండలానికి "దక్షిణ-మధ్యస్త రైల్వే" మండలమని నామకరణం చేయవచ్చునని తెలుస్తున్నది.

ప్రస్తుతం వున్న దక్షిణ రైల్వే మండలం సెంట్రల్ రైల్వే మండలంలో కొన్ని కొన్ని ప్రాంతాలు ఈ కొత్త మండలం క్రిందకు వస్తాయి.

ఈ ప్రత్యేక రైల్వే మండలంకోసం ఆంధ్రదేశ ప్రజలు గత 10 సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నారు.

ఈ మండలం ఏర్పాటు కనవరమయిన తర్వాత లన్నింటినీ త్వరలో పూర్తి చేస్తారు.

సింహళ పార్లమెంటు రద్దు: కొత్తఎన్నికలకు తేదీ నిర్ణయం

గవర్నర్ ప్రకటన

కొలంబో, డిసెంబరు 16

సింహళ పార్లమెంటును డిసెంబరు 17 నుండి రద్దు చేస్తూ, తిరిగి కొత్త ఎన్నికలకు తేదీ నిర్ణయిస్తూ, సింహళ దేశ గవర్నర్ విలియమ్ గోపల్లవ నేటి అర్ధరాత్రి ప్రకటించారు.

పార్లమెంటుకురాబోయే మార్చి 22 తేదీన తిరిగి జనరల్ ఎన్నికలు జరుగుతాయని ఈ ప్రకటనలో తెలిపారు.

నామినేషన్లకు జనవరి 11 (1965) తేదీని నిర్ణయించటం జరిగింది.

కొత్తగా ఎన్నికైన పార్లమెంటు ప్రథమ సమావేశం ఏప్రిల్ 6 వ తేదీన జరుగుతుందని ఈ ప్రకటనలో వివరించబడింది.

సింహళ రేడియోను తన పార్టీ ప్రచారానికి ఉపయోగించుకోవాలని ప్రధాన మంత్రి శ్రీమతి సిరిమావో ఉద్దేశిస్తున్నారని, అందుకు తమ తీవ్ర విరోధతను తెలియచేస్తున్నామని ప్రతిపక్షాలు ఒకటి నేడు శ్రీమతి సిరిమావోకు తెలిపాయి.

అనిలవక సెంట్రకమిటీ 1962 లో చేసిన తీర్మానం ప్రకారం అన్ని రాజకీయ పక్షాలు జనరల్ ఎన్నికల సమయంలో సింహళ రేడియోను తమ పార్టీ ప్రచారాలకు ఉపయోగించుకొనుటకు అనుమతించాలని నేడు సింహళంలోని ప్రతిపక్షాలు శ్రీమతి సిరిమావోకు విజ్ఞప్తి చేశాయి.

హైద్రాబాద్‌లో పారిశ్రామిక మ్యూజియం ఏర్పాటు

ప్రభుత్వముందు ప్రతిపాదన ఉన్నదని శ్రీ చెన్నారెడ్డి

విజయవాడ, డిసెంబరు 17

హైద్రాబాద్‌లో ఒక పారిశ్రామిక మ్యూజియం నెలకొల్పాలనే ప్రతిపాదన వున్నదని, రాష్ట్ర పరిశ్రమల మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి తెలిపారు.

పారిశ్రామిక ప్రదర్శన ఆదిలోరియంలో శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతన ప్రారంభమైన కృష్ణాజిల్లా ప్రథమ పారిశ్రామిక సదస్సు శ్రీ చెన్నారెడ్డి ప్రారంభిస్తూ, విజయవాడలోకూడా ప్రాంతీయ స్థాయిలో ఒక మ్యూజియం ఏర్పాటుచేయటం ప్రోత్సహించగా వుంటుందని అన్నారు.

మెకనైజేషన్ పద్ధతిమంచి ముందుకు పోవటానికి పరిశ్రమలరాష్ట్ర పునర్వ్యవస్థీకరణ దాలతుకు తోడ్పడుతుందని అన్నారు.

షడ్రాసు, మహారాష్ట్రాల మాదిరిగా లఘు పరిశ్రమలు, విషయంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నత స్థాయిని చేరలేదని మంత్రి అన్నారు.

పరిశ్రమల అభివృద్ధి కృషికి జిల్లాపరిషత్‌లు కుంటుకు రావాలనీ, జిల్లాపరిషత్‌లో పరిశ్రమల స్థాయి సంఘం పర్యవేక్షణ అంటే పరికి అవ కిత్తివుండలేదని చెప్పారు. దీనిపై పరిషత్తులలో 10 శాతం అయినా ఆంధ్ర దేశంనుండి ఉండాలని కోరారు.

వదనుక అధ్యక్షత వహించిన శ్రీ బ్రహ్మయ్య మాట్లాడుతూ, వ్యవసాయరంగంలో యాంత్రాల వినియోగాన్ని ఎక్కువచేస్తూ అదే సందర్భంలో నిరుద్యోగ నివారణకు ప్రయత్నించాలన్నారు.

మన ఆర్థిక వ్యవస్థను వ్యవసాయ పారిశ్రామిక మిశ్రమ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి పర్చాలన్నారు. ఇందులోనే అర్థాన్నున్నతిలో వుందనీ రేపు ప్రధాన అధికారి కాకినాడలో పుండటంవల్ల ఇక్కడ అభివృద్ధిపరిగా అవగాహనలేదని విమర్శించారు.

అంతకుముందు ప్రదేశ్ లఘు పరిశ్రమల సంఘం కార్యదర్శి శ్రీ జి. వి. దంపతిరావు స్వాగతవచనం సమర్పిస్తూ, అమ్మకం వస్తువు ప్రాతిపదికగా తీసుకొని పరిశ్రమలకు మరి తన్నపుల్ని కేటాయించాలని కోరారు.

విశాల పరిశ్రమలకు కోటాలు నిర్ణయించే ఉద్దేశం పరిశ్రమం ప్రతినిధులను సంప్రదించాలని సూచించారు.

పరిశ్రమలశాఖ డైరెక్టర్ శ్రీ ప్రభాకరెడ్డి మాట్లాడుతూ, వచ్చే కరంగంలో కేంద్ర పరిశ్రమలకు పెట్టుబడిగా పెట్టిన మొత్తంలో కి శాతం అయినా ఆంధ్ర ప్రదేశ్‌లో పెట్టాలని కోరారు.

ఆహారకల్తీ నిరోధక సవరణ బిల్లు

రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

ఆహార కల్తీనిరోధక (సవరణ) బిల్లును నేడు రాజ్యసభ ఆమోదించింది. ఆహారాన్ని కల్తీచేసిన వ్యాపారికి 6 మాసాల జైలుశిక్ష, వేయి రూపాయల జరిమానా విధించాలని ఈ బిల్లు నిర్దేశిస్తున్నది.

ఈ బిల్లును లోక్‌సభ ఇదివరకే ఆమోదించింది. దేశంలో ఆహార కల్తీని కనుగొనడానికి, దీనికి బాధ్యులైనవారిని శిక్షించేలా చూడడానికి దేశం మొత్తంమీద ఆహార ఇన్‌స్పెక్టర్లను, పరిశోధకులను నియమించడానికి ఈ బిల్లు కేంద్రానికి అధికారం ఇస్తున్నది.

ఆరోగ్యశాఖామంత్రి శ్రీమతి సుశీలా నయ్యర్ ప్రసంగిస్తూ, ఆహార కల్తీ దురాచారాన్ని అణచడానికి, కల్తీ చేసే నేరస్తులను తీవ్రంగా శిక్షించడానికి ప్రభుత్వం సకల చర్యలూ తీసుకొంటుందని సభకు హామీ ఇచ్చారు.

ఆహార కల్తీ నిరోధక దళాలను ఉద్యమం చేయడానికి చాలినంత మంది ఆహార ఇన్‌స్పెక్టర్లను నియమించాలని పరిశోధనశాలను ఇతోధికంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నదనీ, దీనికోసం ప్రత్యేక నిధిని కేటాయించడానికి ప్రభుత్వం సంకల్పించిందని ఆమె అన్నారు.

దీనికిముందు ఆరోగ్యశాఖ ఉపమంత్రి మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రప్రభుత్వాలు స్థానికాధికారులతోపాటు పని చేసి ఆహారకల్తీని నిరోధించడానికే ఈ బిల్లు ఉద్దేశించబడిందన్నారు.

దీనికై రాష్ట్రాలలో నూతన పరిశోధనశాలలు నెలకొల్పేవిషయంగురించి ప్రస్తుతం ఉన్నవాటిని అధునాతనం చేయడానికి కావలసిన అవసరాలు గురించి కేంద్రం రాష్ట్రప్రభుత్వాలకు రాసిందని ఆయన అన్నారు.

ఈ బిల్లుపై చర్చలో పాల్గొన్న సభ్యులు ఆహారకల్తీని తీవ్రమైన నేరంగా పరిగణించాలని, దట్టాన్ని అధికంగా అమలు జరపాలని ప్రభుత్వాన్ని కోరారు.

కావలితాలూకాలో అటవీశాఖవారి అఘాయిత్యాలు

మామూళ్లు ఇవ్వలేదనేకక్షతో

కావలి, డిసెంబరు 18

మామూళ్లు ఇవ్వలేదనే కక్షతో నెల్లూరుజిల్లా కావలికాలూకా బోడగుడిపాడు వాస్తవ్యుడు విజ్ఞం ఎల్లారెడ్డి మేకలను, ఆయనవ్యంత పొలంలోనే మేస్తూవుండగా ఫారెస్టు అధికారులు వాటిని బందెల దొడ్డిలో పెట్టించినట్లు తెలుస్తున్నది.

ఈ విషయమై శ్రీ ఎల్లారెడ్డి జిల్లా ఫారెస్టు అధికారులకు ఫిర్యాదుచేస్తూ దీనిని విచారించి న్యాయం కలుగజేయ వలసినదిగా కోరారు.

ఆయన తన అర్జీలో ఈ క్రిందివిధంగా తెలిపారు:

"ఈ నెల 2 వ తేదీని, ఫారెస్టుడు ఫారెస్టు గార్డు, మనుదోయిపాడుకుచెందిన వాచ్‌మనులు వచ్చి నా స్వంత పొలంలో మేస్తున్నవున్న 48 మేకలను 37 మేక పిల్లలను తోలుకు వెళ్ళారు. నేను మరికొంతమంది ఏంత వారించినప్పటికీ వారు వినకుండా గత రెండు నెలలుగా వారికిమామూళ్లు ఇవ్వనందున తోలుకు పోతున్నామని బలవంతాన తోలుకు వెళ్ళి బందెలదొడ్డిలో పెట్టినారు. నేను గ్రామసర్పంచ్‌కి సుంకంచెల్లించి వాటిని విడుదల చేసుకున్నాను.

గ్రామస్తులు నుండి మామూళ్ళు రాబట్టుకొని ప్రభువులు అటవీ ప్రాంతంలో మేపుకోవిచ్చే అలవాటు ఫారెస్టు అధికార్లకువుంది. నా స్వంత పొలంలోనే నా మేకలు మేస్తూ వుండటం చేత నేను వారికి మామూళ్ళు ఇవ్వడంలేదు అందువల్ల వారు ఇలాంటి అక్రమపద్ధతులకు పూనుకొని నాకు నష్టం కలిగించాలనే ఉద్దేశ్యంతో నా స్వంత పొలంలో మేస్తూన్న మేకల మద ఫారెస్టు ఏరియా లో మేస్తూన్నట్లు సాక్షి చెప్పి బందెల దొడ్డిలో పెట్టినారు. అందువల్ల తగు సంబంధపై దర్యాప్తు జరిపి న్యాయ వ్యాయాలను విచారించి దీనికి బాధ్యులైన వారిపై తగ్గ తీసుకో తగినది గా కోరుచూ వున్నాను."

జూనియర్ రెడ్‌క్రాస్ కౌన్సిలర్ల శిక్షణ శిబిరం

విజయవాడ డిసెంబరు 17

జూనియర్ రెడ్‌క్రాస్ కౌన్సిలర్ల శిక్షణ శిబిరాన్ని విజయవాడ ఎస్.కె.వి.వి. హిందూ హైస్కూలులో ఈవేళ సాయంత్రం డాక్టర్ బరుహాల్ (సెంట్రల్ హాస్పిటల్) ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ సభకు పట్టాభి కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఓ. తిమోతిగారు అధ్యక్షత వహించారు. శిక్షణ శిబిరకార్యదర్శి శ్రీ మి. రామానుజిరావుగారు, శిబిరవివరాలను, ఆతిథులను స్వాగతము తెలిపారు. శిక్షణ శిబిర కన్వీనరు శ్రీ అనంతకృష్ణగారు వందన సమర్పణ కావించారు. ఈ శిబిరము 17 నుండి 22 వరకు నడువబడుతుంది. ఈ శిబిరములో జరువబడి మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందుచున్నారు.

బదిగా పెట్టలేదని అన్నారు.

శ్రీయుతులు పొన్నం వీరరాఘవయ్య, కనకశర్మగార్లు ప్రసంగిస్తూ, పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

కృష్ణాజిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీ మందలి వెంకటకృష్ణారావు, మాట్లాడుతూ, ఐదవ రేపును అభివృద్ధి పర్చాలనీ, జిల్లాలో ఒక దుక్కు-ఇనుము ఫ్యాక్టరీనీ, రివిసీలో షాక్ రివర్ ఆయిల్ ఫ్యాక్టరీనీ, మత్స్యపరిశ్రమలను స్థాపించాలని కోరారు.

బొంబాయిలో జరుగుతున్న కమ్యూనిస్టుపార్టీ సప్తమ మహాసభకు విజయవాడనుంచి రెండు బస్సులలో బయలుదేరిన ప్రేక్షకులు

పార్టీ మహాసభకు విజయవాడ నుండి బస్సుల్లో ప్రేక్షకులు

విజయవాడ, డిసెంబరు 17

బొంబాయిలో జరుగుతున్న కమ్యూనిస్టుపార్టీ మహాసభ సందర్భంలో జరుగు ప్రదర్శన, బహిరంగ సభల్లో పాల్గొనేందుకు నేడు విజయవాడ నుండి రెండుబస్‌లపై పార్టీ సభ్యులు, సానుభూతిపరులు బయలుదేరి వెళ్ళారు

4 వ ప్రణాళికలో 30 కొత్త వైద్య కళాశాలలు

లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 17

నాలుగో పంచవర్ష ప్రణాళికా కాలంలో దేశంలో మరో 30 వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలని పెట్టామని ఆరోగ్య శాఖ మంత్రి నేడు లోక్‌సభలో చెప్పారు.

విదేశీ దౌత్యకార్యాలయానికి రహస్యాలు చెప్పిన విద్రోహులు

7 గురిని అరెస్టు చేశామనీ, ఇట్టివారిపట్ల కనికరం చూపటం జరగబోదనీ లోక్‌సభలో హోమ్ శాఖామంత్రి నందా హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 17

ఢిల్లీలోని ఒక విదేశీ దౌత్య కార్యాలయానికి రహస్య సమాచారం అందించిన నేరానికి 7 గురు వ్యక్తులను అరెస్టుచేయటం జరిగిందని, ఇటువంటి వారి విషయంలో ఎటువంటిదయ చూపటం ఉండదని పార్లమెంటు ఉభయసభలలో నేడు హోం మంత్రి నందా, డిప్యూటీ మంత్రి కె. హాతీ చెప్పారు.

కాల్ ఎటెన్షన్ తీర్మానానికి ఆయన సమాధానంచెబుతూ, ఈ విషయానికి సంబంధించిన విషయాలన్నిటినీ జాగ్రత్తగా పరిశీలించటం జరుగుతున్నదని, ప్రతిక్షేపం దృష్ట్యానూ, ఈ కేసు విచారణ నిరాటంకంగా సాగే దృష్ట్యాను వివరాలను తెలుపమని సభ్యులు ఒత్తిడి పెట్టరని తాను ఆశిస్తున్నానని నందా అన్నారు.

విదేశీ దౌత్య కార్యాలయాలకు రహస్య సమాచారం అందించేవారిని విచారించి, జరితీయాలని సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులు శ్రీయుతులు నర్‌సామ్, హేమదాసువా, కామత్‌లు లోక్‌సభలో డిమాండ్ చేశారు.

దేశంలో ఒక గూఢచారి మూట పాగిస్తున్న విద్రోహ దళంపట్ల కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్ష సభ్యులుకూడా తమ తీవ్రఆందోళనను వెలిబుచ్చారు. ప్రభుత్వం ఈ విషయంలో కడు జాగ్రత్తగా వుండాలని కోరారు.

కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి యశోదా రెడ్డి మాట్లాడుతూ హోంమంత్రిత్వశాఖ ఈవిషయంలో తగినంత చురుగ్గా లేదని పార్లమెంటు సభ్యులు దేశప్రజలు భావిస్తున్నారని అన్నారు. అటువంటి సందేహాలకు తావులేకుండా హోం మంత్రి సభకు హామీ ఇవ్వాలని కోరారు.

అంతకుముందు నందా మాట్లాడుతూ ఢిల్లీలోని ఒక విదేశీ దౌత్య కార్యాలయానికి రహస్య సమాచారం అందచేసిన నేను చాలా సున్నిత మయినదీ తీవ్రతర మయినదీ అన్నారు.

పరిధి పక్షాలు ప్రతిపాదించిన కాల్ ఎటెన్షన్ తీర్మానాలకు నందా సమాధానం చెబుతూ ఈ కేసు విషయంలోవున్న చిక్కులను కూడా అవధానమయినవిగా చిత్రించ జాలనన్నారు. తీవ్రమయిన దర్యాప్తులోపాటు, ఈ కేసు అంశాలను సునిశితంగా పరిశీలన జరుపుతున్నామని చెప్పారు.

ప్రతిక్షేపం దృష్ట్యా ఇంకా ఈ విషయమై ఎక్కువ ప్రశ్నలు వేయవలదని ఆయనకోరినా వలుపు సభ్యులు లేని ప్రశ్నల వర్షం కురిసింది.

ప్రతిపక్ష సభ్యుల వైఖరికి కాంగ్రెసు సభ్యుడు శ్రీ డి. సి శర్మ అభ్యంతరం తెలుపుతూ హోంమంత్రి విజ్ఞప్తిని హేమదాసువా పాటించటంలేదని అన్నారు.

స్పీకర్: హోం మంత్రి విజ్ఞప్తిని పాటించవలసింది సభ్యులు. అందువల్ల నేను వారిని బలవంత పెట్టలేను ఏమయినా హేమదాసువా వేసిన కొన్ని ప్రశ్నలు ఈ విషయానికి సంబంధించినవి కావు.

కాల్ ఎటెన్షన్ తీర్మానానికి హోంమంత్రి నందా సమాధానం ఇస్తున్నప్పుడు దౌత్య ప్రతినిధులు కూర్చునేచోట పాకిస్తాన్ హైకమిషనర్ కార్యాలయ సిబ్బంది సభ్యులు కూడ ఉన్నారు.

మన రహస్య సమాచారం మరో విదేశ దౌత్య కార్యాలయానికి అందచేయబడిన సంగతి కమ్యూనిస్టులందే అది మన జాగరూకతకు తార్కాణమని నందా అన్నారు. ఇటువంటి జాగ్రత్త ఇకముందుకూడా వుంటుందని నందా చెప్పారు.

శ్రీ యస్. యమ్ బెనర్జీకి మంత్రి సమాధానం ఇస్తూ, తమ అధికారులు గూఢచారి కార్యకలాపాలలో పాల్గొనలేదని ఢిల్లీలోని పాక్ హైకమిషనర్ చేసిన పత్రికా ప్రకటన సత్యత్వ దృష్టికి వచ్చిందన్నారు. ఈ గూఢచారి ముఠాను పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం తన యావద్శక్తితో ప్రయత్నం చేస్తుందని శ్రీ డి. సి. శర్మకు సమాధానంగా చెప్పారు.

ఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయంతోను, చైనాతో స్నేహంగా వుండే మరికొన్ని దేశాల రాయబార కార్యాలయాలతోనూ పాక్ గూఢచారులు సంబంధాలు పెట్టుకొని తమ కార్యకలాపాలుపాగిస్తున్న సంగతిని ప్రభుత్వం సీనియర్ అధ్యోగులద్వారా తెలుసుకొన్నదా? లేక మరే యితర మార్గాల ద్వారానైనా తెలుసుకున్నదా? రహస్య సమాచారం అందజేసిన వారిపై అధికార రహస్యాల శాసనం క్రింద కేసులు పెట్టేటందుకు దేశద్రోహం నేరంక్రింద శిక్షించవచ్చునదా? అని కామత్ వెంటవెంటనే అడిగారు.

స్పీకర్ హోంమంత్రి చేసిన విజ్ఞప్తిని సభ్యుని దృష్టికి తీసుకువచ్చి దర్యాప్తు పూర్తయిన తర్వాత సభ్యులకి రోగట్టా వివరించబడగలదని చెప్పారు.

కాల్‌ఎటెన్షన్ తీర్మానంపై సంతకం చేసిన మరోసభ్యుడు శ్రీ కపూర్‌సింగ్ మాట్లాడుతూ, తమ పార్టీ భారత - పాకిస్తాన్ దేశాలమైత్రిని కోరుతున్న దృష్ట్యా తాను ఎటువంటి ప్రశ్నలు అడగదలచ లేదని చెప్పారు.

రాజ్యసభలో ఈ అరెస్టును గురించి శ్రీ జె. హాతీ ప్రకటన గావించారు.

ఇంకా మరికొందరి అరెస్టులు జరుగుతాయా అని శ్రీ యమ్. పి. భార్గవ వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానంయిస్తూ, ఎంత ప్రమాదకరమైనా ఈ కార్యకలాపాలతో సంబంధంవున్నవారిపై తర్యాత తీసుకుంటామని మంత్రి అన్నారు.

పాకిస్తాన్ అరెస్టుచేసి దిటెయిన్ చేసిన కర్నల్ భట్టాచార్య ఉదంతాన్ని శ్రీ వాజ్‌పాయ్ ప్రస్తావించేసి, ఈ గూఢచారుల విషయంలో అవసరమయితే ప్రత్యేక కోర్టును ఏర్పరచాలని సూచించారు.

సాగర్ కంట్రోల్ బోర్డు సమావేశం

హైదరాబాద్, డిసెంబరు 17

నాగార్జునసాగర్ కంట్రోల్ బోర్డు విశ్వనాథం నిర్మాణాన్తరంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన సమావేశమైంది.

మద్రాస్ - నాగార్జునసాగర్ రైల్వేలైన్‌పై ప్రయాణీకుల రాకపోకలను అనుమతించాలని బోర్డు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేసింది.

ఇటీవల ఊరిలో యిన పొగర్‌బోర్డు వంతెన స్థానంలో రైలు - రోడ్డు వంతెన నిర్మించాలని వారు రైల్వే మంత్రిత్వశాఖను అర్థించారు.

ప్రాజెక్టుకోసం సేకరించబడిన భూములు కామందులకు వస్తురిహారంతోపాటు మరో ఐదు ఎకరాల భూమి పుడతంగా యివ్వాలని బోర్డు శిఫారసు చేసింది.

ఇంజనీరింగ్ కళాశాల

నాలుగో ప్రణాళికలో తలపెట్టిన యింజనీరింగ్ కళాశాలను, నాగార్జునసాగర్ ప్రాంతంలోనే నెల్లూరు ఏర్పాటు చేయాలనేకూడా బోర్డు నిర్ణయించింది.

పౌండు విలువ నిలబెట్టుకోడానికి బ్రిటిష్‌వారి పాట్లు

విదేశాలనుండి కోట్ల డాలర్ల అప్పుకు దేబెరింపు

లండన్, డిసెంబరు 17

బ్రిటిష్ వాణిజ్యంలో మారకం మూలకంగా పౌండు విలువ పడిపోయింది. దీనిని 2.79 కంటే పడిపోకుండా నిలబెట్టడానికి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు నానాపాట్లు పడుతున్నది. గత ఆగస్టు, సెప్టెంబరుమాసాల్లో పౌండ్లవిలువ నిలబెట్టటానికి విదేశాలలోని కేంద్ర బ్యాంకుల నుండి 20 కోట్ల డాలర్లు అప్పు తెచ్చుకున్నట్లు ఈ బ్యాంకు ప్రకటించింది.

అత్యంత క్లిష్టమైన అక్టోబరు, నవంబరు మాసాల్లో ఎంత మేరకు అప్పు తెచ్చుకోవలసి వచ్చిందో అధికారపూర్వక సంస్థను ఈ బ్యాంకు ప్రకటించిన క్వార్టర్లీ బులెటిన్‌లో తెలుపలేదు. ఈ మాసం ప్రారంభంలో అంతర్జాతీయ సహాయ నిధినుండి మూడు కోట్ల డాలర్లు అప్పు తెచ్చుకొన్నదాని ఈ అప్పులు విపరీతంగా పెరిగిపోయినట్లు మాత్రం తెలిసింది.

సెప్టెంబరు మాసంలో బెల్జియం, కెనడా, ఫ్రాన్సు, ఇటలీ, నెదర్లాండ్స్, స్విజర్లాండ్, పశ్చిమ జర్మనీలోని కేంద్ర బ్యాంకు నుండి 50 కోట్ల డాలర్ల మేరకు అప్పులు తెచ్చుకునే ఏర్పాట్లు చేసుకుంది.

అంతకుముందే ఇప్పట్లోనే తమకు పునరావాసం కల్పించాలని 74 యూరు పాకిస్తాన్ కాంతీకుల బృందాలు కోరిన కోర్కెను కేంద్రప్రభుత్వం నిరాకరించింది.

యూథాంట్ ఆరోగ్యం

బి రా స, డిసెంబరు 1

బి రా స ప్రధాన కార్యదర్శి యూథాంట్ కి జీర్ణకోశవ్రణం హానిపోయిందనీ, ఇక ఆయన తన ఇంటివద్ద ఒక వారం రోజులు విశ్రాంతి తీసుకొన్న తదుపరి పనిలో చేరవచ్చుననీ వైద్యులు ప్రకటించారు.

కంపెనీల చట్టం సవరణ బిల్లుకు కాంగ్రెసు, స్వతంత్ర పార్టీ సభ్యుల ప్రతిఘటన

బిల్లును బలపరుస్తూ లోక్‌సభలో ఎస్. ఎమ్. బెనర్జీ, ద్వివేదీ ప్రభృతుల ప్రసంగాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 17

వి. వి. మెనోన్ కమిషన్ సిఫారసులను అమలుజరపటానికి వీలుగా ప్రభుత్వం తీసుకు వచ్చిన కంపెనీల (రెండవ) సవరణ బిల్లును నేడు లోక్‌సభలో స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ యమ్. ఆర్. మసానీ, ప్రముఖ ప్రైవేటు పారిశ్రామికవేత్త అయిన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆర్. ఆర్. మొరార్కాలు తీవ్రంగా ప్రతిఘటించగా ఇండిపెండెంట్ సభ్యుడు యస్. యమ్. బెనర్జీ యస్. యస్. పి. నాయకుడు ద్వివేది బిల్లును బలపర్చారు.

ప్రవేటు పరిశ్రమల సక్రమ పనికి ఈబిల్లు పెద్ద అవరోధమని మసానీ వాదించారు.

ప్రవేటు పరిశ్రమల మేనేజ్‌మెంటులో జరుగుతున్న అవకతవకలు అనవసర దూరాలు నివారణకు గట్టిదర్యాప్తు అనవసరమని శ్రీ బెనర్జీ అన్నారు.

ఈ బిల్లు పూర్తిగా అనవసరం. అర్థరహితమయిన దని మసానీ విమర్శించారు దేశంలోని పరిశ్రమలు, స్వదేశీ పెట్టుబడులకిని నష్టం కల్గిస్తుందని అన్నారు.

ప్రవేటు కంపెనీలపై దర్యాప్తు తీసుకోవటానికి ఉన్న చట్టాలు చాలునని అన్నారు.

శ్రీ ఆర్. ఆర్. మొరార్కా (కాంగ్రెస్) మాట్లాడుతూ ఈ బిల్లును పెలక్టు కమిటీకి నంపాలనే డోరణి ఆరోగ్యకరమయినదన్నారు. గత కొంచి సంవత్సరాలుగా చట్టాల అతిక్రమణ తగ్గిందనీ, ప్రవేటురంగం ఇదివరకటి కంటే చాలా క్రమశిక్షణతో పని చేస్తున్నదనీ చెప్పారు. ప్రవేటు కంపెనీలమీద నమ్మకాలరాం పెడుతున్నదని వాపోయారు.

యస్. యమ్. బెనర్జీ ప్రసంగిస్తూ, ఒక మాజీ మంత్రి కమారుడు కంపెనీల చట్టాన్ని పలుమార్లు ఉల్లంఘించారనీ అతనిపైదర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.

ప్రస్తుతంవున్నచట్టాలుప్రవేటుకంపెనీలు చేస్తున్న అవకతవకలను అరికట్టడానికి చాలవని వివియన్‌బోస్ కమిషన్‌దస్తూరీ-కాస్త్రివేదీ కలసి తెలుపుతున్నాయని ద్వివేదీ అన్నారు.

అంతకుముందు ఈ బిల్లును శ్రీ కృష్ణమాచారి ప్రవేశపెడుతూ ఈ సవరణ బిల్లు పాత చట్టంలో వున్న లొసుగులను సవరించడానికి వివియన్‌బోస్ కమిషన్ సిఫారసు దృష్ట్యా తీసుకురావటమని అన్నారు.

వివియన్‌బోస్ కమిషన్ సిఫారసులు, దస్తూరీ, కాస్త్రి కమిటీల సిఫారసులను అమలుజరపటం, ప్రైవేటు కంపెనీల మేనేజ్‌మెంటులో జరుగుతున్న అవకతవకలు, మోసం, దురాశ అనే వీటి వివరణకు గట్టి దర్యాప్తు తీసుకోవటం, ఈ బిల్లు లక్ష్యమని కృష్ణమాచారి వివరించారు.

అమెరికా, కాంబోడియా చర్చలు వైఫల్యం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

అమెరికా-కాంబోడియా దేశాల మధ్య గల విభేదాల పరిష్కార సాధనకు రాయబారులు స్థాయిలో ఢిల్లీలో జరుగుతున్న చర్చలు ఎటువంటి అంగీకారానికి రాకుండానే ముగిశాయి.

సంధానకర్త వివరమయినవని అమెరికా ప్రతినిధివర్గం ఢిల్లీలో ప్రకటించింది. తాము సంధానకర్త గురించి తమ ప్రభుత్వానికి వివేదించడానికి ఢిల్లీ వెళుతున్నామని ప్రకటించింది.

అమెరికా ప్రభుత్వం పరిశీలించ వలసిన అనేక ప్రతిపాదనలను కాంబోడియా ప్రతినిధి వర్గం సంప్రదింపుల సందర్భంలో ముందుకు తెచ్చిందని వా రన్నారు.

ఢిల్లీ సంధానకర్త చాలా ముందే తాము ప్రతిపాదనలు చేశామని, మళ్ళీ ఇప్పుడు తమ ప్రభుత్వంతో సంప్రదించాలని అమెరికా ప్రతినిధివర్గం అనటం విచిత్రమని కాంబోడియా ప్రతినిధి అన్నారు.

రైల్వే ఉద్యోగులకు ప్రత్యేక వేజ్ బోర్డు నియమించరుట

రాజ్యసభలో రైల్వే ఉపమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 17

రైల్వే పనివారికి ప్రత్యేక వేతన నిర్ణాయక సంఘం ఏర్పరచాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించలేదని రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ రాం సుభాగ్‌సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీ టి. వి. ఆనందన్ అడిగినప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ప్రత్యేక వేతన నిర్ణాయక సంఘాన్నినియమించాలని రైల్వేఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్ చేసిందన్నారు. కానీరైల్వే ఉద్యోగుల వేతనాలను రెండవ వేతన నిర్ణాయక సంఘం నిర్ణయించిందని. ప్రస్తుతం కడుపుతత్వం సమస్య ట్రిబ్యునల్ ముందు ఉన్నదని అందువల్ల ఈ డిమాండ్‌ను ప్రభుత్వం ఆమోదించలేదనీ అన్నారు.

రైల్వేశాఖలో పనిచేసే చెరిగ్రాఫ్ సిబ్బంది వేతనాలను పునర్నిర్ణయించాలనిగానీ, లేదా ఈ ఉద్యోగుల ఎంత శాతం ఉండాలన్న దానూ పరిశీలనగానీ, రైల్వే శాఖ ప్రతిపాదించలేదని ఆయన అన్నారు.

కమిషన్ చర్చ

(1 వ పేజీ తరువాయి)

విషయం.

రాజకీయ తీర్మానంపై దర్యాప్తుపుడుతున్న కమిషన్‌కు ఇంద్రజిత్‌గుప్తా కన్వీనరుగా ఉన్నారు. ఈ తీర్మానానికి సుమారు 2 వందల సవరణలు వచ్చాయి.

రమేష్‌చంద్ర అధ్యక్షతన మరొక కమిషన్ దారక విదేశాంగ విధానం గురించి వివరంగా దర్యాప్తు జరుపుతోంది.

1961 లో జరిగిన విజయవాడ మహాసభ అనంతరం దేశంలోని అభివృద్ధిలో విరోధక శక్తులబలం, పట్టు బాగా ఏర్పడుతూ పెరిగిందో, అందుకు కారణాలు ఏమిటో ఈ కమిషన్ దర్శించింది. గత మూడేండ్లుగా పెరుగుతున్న గుత్తపెట్టుబడి దారీ ధోరణి, విదేశ ప్రయివేటు పెట్టుబడుల ప్రవేశం వగైరా అంశాలను ఈ కమిషన్ దృష్టిలోకి తీసుకున్నది. అభివృద్ధి విరోధక మిత వాదశక్తులను సర్వరంగాలలో అవసరాన్ని గురించి ప్రతినిధులు నొక్కి చెప్పారు. గత మూడు సంవత్సరాలలో, పార్టీ అధ్యక్షుల ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలవ్యతిరేకంగాసాగిన పోరాటాలు, తద్వారా ప్రజాస్వామిక శక్తులలోఏర్పడిన విశ్వాసం, పోరాటాల వల్లసాధించిన విజయాలను గురించి పాఠకులంగా దర్శించాడు దర్శనం ఇంకా సాగుతున్నాయి. రేపుదయానికి కమిషన్ రిపోర్టు పూర్తవుతుందని భావిస్తున్నారు.

నేటి దర్శనంలో పాల్గొన్నవారిలో శ్రీయుతులు హిరేన్‌ముఖర్జీ, రాజ్‌బహదూర్‌గౌర్, పి. కె. గుప్తా, దాండేకర్, యుదవన్, సోమనాథ్ లాహిరి, మొహర్‌సేన్‌లు వున్నారు

డాక్టర్ అధికారి కన్వీనరుగా ఉన్న ఒక కమిషన్ పార్టీ కార్యక్రమానికి వచ్చిన సవరణలను పరిశీలిస్తున్నది.

ఈ కమిషన్ లో ఈ రోజు టూ పీ గుప్తా, అమృత మీనన్, జి. ఎస్. ఎస్. అహ్మద్, కె. వల్లదరావు, అవతార్‌సింగ్ మర్‌వాహా, ఎల్లమందారెడ్డి భవానీసేన్, సతీష్ బాబా, విశ్వనాథ్ ముఖర్జీ మాట

ఆంధ్రలో వరద నివారణ కమిషన్ పర్యటన

తమ కడగండ్లు వివరించాలని ప్రజలకు శ్రీనివాలాలసూచన

పశ్చిమగోదావరి, డిసెంబరు 14

కాసనసభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి ప్రకటన వ్రాస్తున్నాడు:

"సర్కారు జిల్లాలలో ఈమధ్యవచ్చిన వరదనీటిఉధృతి వాటికారణాలు, విస్తారంగా పాయాలు విదారింపడానికి శ్రీ మైత్రా అధ్యక్షతన కేంద్ర జలవిద్యుచ్ఛక్తిమంత్రులు డాక్టర్ కె. యల్. రావుగారు ఒక కమిషన్‌ను నియమించారు. ఈ కమిషను ఈనెల 20 న గుంటూరువచ్చి 21 న ఉదయం 8 గంటలకు బయలుదేరి దుగ్గిరాల, తెనాలి, విజయవాడ లాకు, తుంగభద్రదక్షిణ కాలువ, రేపల్లెమైన్ డ్రెయిను చూచుకొని చందోలుమీదుగా బుద్ధాంచేరి కొల్లిపర, వల్లపడ, తుంగభద్ర ముదుగులు సముద్రంలో కలిసేచోట్లను లాంచీలో చూచి రాత్రికి చీరాల, చేరుతారు. మరోరోజు ఆంపే 22 వ చీరాలలో 8 గంటలకు బయలుదేరి వేటపాలెం, రొంపేరు, పొరవి ముదుగులకాల్వలు చూచి చీరాల 8గంటలకువచ్చి చిలకలూరిపేట మీదుగా గుంటూరు చేరుతారు. ఆ రాత్రికి విజయవాడ చేరుతారు.

23 వ బుధవేరు, 24 న ఉప్పుచేరు. 25 వ యర్రకాల్వ, ఆనమూల లంక చూచి రాత్రికి రవళేశ్వరం చేరుకుంటారు. 26న రవళేశ్వరం అనకట్ట పరిశీలించారు.

ఈ ప్రదేశాలలో ముదుగువారికి రైతాంగం తమ బాధలు చెప్పుకొని బాధ పడి వినతిపత్రాలు ఇచ్చారు. ఈ వినతిపత్రాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం అవసరం.

దీనితోపాటు నాగార్జున సాగర్ ప్రాజెక్టు పిటిపాయదల ప్రారంభమైనతరువాత అదనంగా గుంటూరు జిల్లాలో వచ్చే 20 లక్షల ఎకరాలు 8 లక్షల వల్లగొండ; పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల ముసుగు సమస్యను ఇప్పుడే పరిశీలన చేసి, అందుకు తగిన విధంగా ముందుగు కార్యాలు ప్రారంభ అయకట్టుకు ఏర్పాటుచేయడమే కాక కాల్వ అయకట్టు పరిశీలంగా అందక యిప్పటికీ బాధపడుతున్న ప్రాంతాలకు మరింత నష్టంరాకుండాకాపాడవలసిన ఏర్పాట్లు చేయడం ద్వారా శాశ్వతరక్షణ కల్పించవలసిన విషయం కూడా తెలియజేయవలసివుంది. కృష్ణ, పశ్చిమగోదావరిజిల్లాలసుముంచివేస్తున్నకొల్లేరు దానికి సంబంధించిన బుజమేడు, ఉప్పుచేరు, యర్రకాల్వ, ఆనమల్లంక తమ్మిలేరు మున్నగువాటి విషయంకూడా తెలియజేసుకోవలసివుంది. పశ్చిమగోదావరిజిల్లాలోని ఏలేరు కమిషనుకూడా వారి దృష్టికితీసికొనిపోవడం అవసరం. [illegible] ఈ వారంరోజుల పర్యటనలో [illegible] తమ కడగండ్లు కమిషను [illegible] పరిష్కారానికి అవకాశం [illegible] చేయుచున్నాను."

కార్ల ఉత్పత్తిదారుల గుత్తాధిపత్యాన్ని తొలగించాలి

లోక్‌సభలో డిమాండ్

న్యూఢిల్లీ, డిసెంబరు 17

ప్రస్తుతం మనదేశంలో కార్లను ఉత్పత్తి చేస్తున్న మూడు కంపెనీలు గుత్తాధిపత్యాన్ని తొలగించి, కార్లు ప్రజలకు చౌకగాలభ్యమయ్యేటట్లు చూడాలని విజయవాడ పట్టుబడి నేడు లోక్‌సభలో దేశీయ కార్ల ఉత్పత్తి, వినియోగం ధరలపై చర్చ జరిగిన సందర్భంలో డిమాండ్ చేశారు. చర్చ యింకా ముగియలేదు.

పరిశ్రమల మంత్రి ప్లానింగ్ కమిషన్ సభ్యులై యుండి కూడా మూడు కంపెనీల ఉత్పత్తి దారులు వసూలిచ్చిన కార్లను తయారు చేయడానికి ఏ పద్ధతిగా అనుమతించారో తెలుసుకో గోరు తున్నానని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. అల్వా అన్నారు. ఈ మూడు కంపెనీల కారుల ధరలు దాదాపు ఎక్కువగా ఉన్నాయని. ప్రజలకు అందుబాటులో లేవని ఆయన అన్నారు. కనుక ఈకార్ల ఉత్పత్తి దారుల చేతుల్లోనుండి పరిశ్రమలను స్వాధీనం చేసుకొని మిన్నుముట్టుతున్న కార్లధరలను అరికట్టాలని ఆయన అన్నారు.

చౌకధరకు కారులను ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం ఏమీచేయటం లేదని ఇంది పెండెంట్ సభ్యుడు శ్రీ కాశీరామ్ గుప్తా విమర్శించాడు. ఇప్పుడు మనదేశంలో కార్లను ఉత్పత్తి చేస్తున్న మూడు కంపెనీలు చౌక ధరలకు మంచికార్లను అందివ్వనివిషయంలో ఆ కంపెనీలను ప్రభుత్వం స్వాధీనపరచుకోవాలని ఆయన అన్నారు. కొనుగోలు అమ్మకంలో సాగుతున్న చీకటి వ్యాపారాన్ని ప్రభుత్వం అరికట్టాలని ఆయన డిమాండు చేశారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. ఆర్. పటేల్ ప్రసంగిస్తూ కారుల ఉత్పత్తిధరలను నిందించి లాభంచేసని, కార్ల వాడకందారుడు ఎక్కువ యోగ్యతగల, కనుక ప్రస్తుతం పని చేస్తున్న ఉత్పత్తి సంస్థలలోనే ఉత్పత్తి అధికం చేసేందుకు ప్రభుత్వం తగు చర్యలను గైకొనాలని అన్నారు. కొందరు సభ్యులు కారుల ధరలు మరీ పెరిగిపోతున్న కారణంగా చౌక ధరలకు కార్లను ప్రజలకు అందించే బాధ్యతను ప్రభుత్వం స్వీకరించాల్సి వుంటుందని, మనదేశంలో విదేశీయులు కార్లు ఉత్పత్తి చేస్తామంటే ప్రభుత్వం ఎందుకు తిరస్కరించిందో తనకు తెలియటం లేదని ఆయన అన్నారు.

పాకిస్తాన్ దౌత్యోద్యోగి బహిష్కరణ

రహస్య సమాచార సేకరణ నేరంపై భారత విదేశాంగశాఖ ఉత్తర్వు

న్యూఢిల్లీ, డిసెంబరు 17

పాకిస్తాన్ హైకమీషన్‌లోని రెండవ కార్యదర్శి ఐన ఘులాం మహమ్మద్‌ను 24 గంటలలో భారతదేశం విడిచివెళ్ళవలసిందిగా భారత విదేశాంగశాఖ ఉత్తర్వు జారీ చేసింది.

ఒక భారతీయుని నుండి రహస్య సమాచారం సంపాదించాడనే నేరం కారణంగా అతనిని దేశంనుండిబహిష్కరించటం జరిగింది. 24 గంటలలో ఘులాంమహమ్మద్ భారతదేశం విడిచివెళ్ళవలసిందిగా ఆదేశిస్తూ విదేశాంగ కార్యదర్శి శ్రీ వై. డి. గుణదేవియా నిన్న పాకిస్తాన్ హైకమిషనర్‌కు నోటీసును జారీ చేశారు.

భారతప్రభుత్వం బహిష్కరించిన ఈ దౌత్యోద్యోగి నేటి సాయంత్రం ఢిల్లీ విడిచి వెళ్ళనట్లు, పాకిస్తాన్ హైకమిషనర్ ప్రకటించాడు

పాకిస్తాన్‌దౌత్యోద్యోగి ఘులాంమహమ్మద్ బహిష్కరణపై రేపు పార్లమెంటులో హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా ఒక ప్రకటన చేయగలరని తెలుస్తున్నది. పార్లమెంటుకు ముందుగా తెలియజేయాలన్న ఉద్దేశంతో ఈ పాకిస్తాన్ దౌత్యోద్యోగి బహిష్కరణపై వివరిచడానికి విదేశాంగ ప్రతినిధి నిరాకరించాడు.

కరాచీలోని భారత దౌత్యోద్యోగి బహిష్కరణ

పాకిస్తాన్‌లోని భారత హైకమిషన్‌కు చెందిన రెండవ కార్యదర్శి శ్రీ ఆర్. యన్. జోషిని 24 గంటలలో దేశం విడిచి వెళ్ళవలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వం నేడు ఆదేశించినట్లు కరాచీలో అధికార రీత్యా ప్రకటించడం జరిగింది.

భారత హైకమిషనర్ శ్రీ పార్థసారథిని, విదేశ కార్యాలయానికి పిలిపించి, దౌత్య ప్రతినిధిగా తన విధి నిర్వహణకు విన్నంగా అవాంఛనీయ కార్యకలాపాల్లో శ్రీ ఆర్. యన్. జోషి పాల్గొంటున్నారని ఆరోపించి ఆయనను 24 గంటలలో పాకిస్తాన్ విడిచి వెళ్ళవలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వం కోరింది.

సరకుల కల్తీకి రాజ్యసభలో వింతవ్యాఖ్యానం

న్యూఢిల్లీ, డిసెంబరు 17

ప్రజానీకం చౌకగావచ్చే వస్తువులను కోరుతున్నందునే ఆహార కల్తీ ప్రజలకూడుంటూ రాజ్యసభలో నామినేటెడ్ సభ్యుడు శ్రీ సత్యవ్రత సిద్ధాంతాలంకార్ ఏంత వ్యాఖ్యానం చేశారు.

ఆహార కల్తీ నిరోధక (సవరణ) బిల్లుపై ఆయన ప్రసంగిస్తూ ప్రజలు న్యాయమైన ధర చెల్లించడానికి ఇష్టపడ్డంలేదని, చౌక ధరలకు దొరికే వస్తువులనే వారు ఎంచుకుంటున్నారని అందువల్లనే వ్యాపారులు కల్తీ చేయవలసి వస్తున్నదని సమర్థించబడానుకున్నారు.

12 వ శతాబ్ది భారతీయ చిత్రాలు

లండన్‌లో ప్రదర్శన

లండన్, డిసెంబరు 18

12వ శతాబ్దానికి చెందిన అపూర్వమైన భారతీయ చిత్రాల (పెయింటింగ్స్) ప్రదర్శనకు, నిన్న రాత్రి ఇక్కడగల విక్టోరియా అల్బర్ట్ మ్యూజియంహాలులో భారత హైకమిషనర్ శ్రీ జీవరాజ్ మెహతా ప్రారంభోత్సవం జేశారు.

ఈచిత్రాల ప్రదర్శనను టాగోర్ ఇండియా సెంటర్‌వారు ఏర్పాటు జేశారు. ఇందులో పుస్తకాలు వందచిత్రాలు ప్రదర్శించడంజరిగింది.

జైన మత దర్శకుడు సంబంధించిన సంఘటనలను ఈ చిత్రాలు సూచిస్తున్నాయి.

ఇండియన్ మిరియంబర్ ఆర్ట్స్ సొసైటీ (కలకత్తా) కార్యదర్శి బన శ్రీమతి నిరిమాలా టాగోర్ ఈ చిత్రాలను భారతదేశంలో సేకరించారు.

అంతకుముందు వీటిని స్విట్జర్లాండ్ పశ్చిమ జర్మనీలో ప్రదర్శించడం జరిగింది.

భారత-సింహళ ఒప్పందం

అమలు విధానంపై కొలంబోచర్చలకుతుదిరూపం

కొలంబో, డిసెంబరు 17

సింహళ దేశంలోని భారతీయ సంతతివారి పౌరసత్వ నిర్ణయంపై, భారత - సింహళం ఒప్పందం అమలు విధానాన్ని గురించి చర్చలు జరుపుతూ వున్న భారత, సింహళ ప్రభుత్వాధికారులు, తమ మధ్య అంగీకారం కుదిరిన అంశాలను రేపటి తమ సమావేశంలో తుది రూపాన్ని ఇస్తారు.

ఈ అధికారుల మధ్య అంగీకారం కుదిరిన అంశాలను, తమ ప్రభుత్వాలకు వివేదించేంతవరకు వెల్లడి చేయబోరని తెలుస్తున్నది.

ఈ ఉభయదేశాల అధికారులమధ్య జరుగుతున్న చర్చలు రేపటితో ముగియగలవని భావిస్తున్నారు.

భారత-సింహళ ఒప్పందంపల్ల తోటలలో జరిగే పనిపాట్లకు ఎటువంటి అంతరాయం కూడా ఏర్పడకుండా ప్రభుత్వం సకల చర్యలు తీసుకుంటుందని, శ్రీమతి బండారనాయకే సింహళ ఎస్టేట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్‌కి హామీ ఇచ్చారు.

పాచి పెంటలో దారి దోపిడీ

పోలీసుల నిర్లక్ష్యం

విజయనగరం, డిసెంబరు 17

పాలూరు తాలూకా పాచిపెంట గ్రామస్థుడు శ్రీ గంది తవిటినాయుడు అటవీ ఉత్పత్తులైన కుంకుడుకాయ, చింతపండువంటి పదార్థాలను మోసుకుపోయే లారీలను దారి మధ్యలో ఆపుకాయించి, అనధికారికంగా రాయల్టీ వసూలు చేస్తున్నారు. ఇలా రాయల్టీ వసూలు చేసే అధికారం తనకు లేకపోయినప్పటికీ, ఆయన కొంతమంది గూండాలను వెనకేసుకొని, బండ్లను దారిలో ఆపుచేసి, దౌర్జన్యంగా వసూలు చేస్తున్నాడు. కొంత పదుకును కూడా దారి దోపిడీ చేస్తున్నాడు.

ఈనెల 7 వ తేదీన ఎ.పి.ఎస్ 64నంబరు లారీని దారికాచి, దోచారు. ఆ లారీ డ్రైవరు భయపడి పారిపోయారు. ఇంత దౌర్జన్యకాండ సాగుతున్నా, పోలీసులు చూస్తూ వూరుకొంటున్నారు.

ఈ విషయంలో వెంటనే దర్యాప్తు తీసుకోవాలని కోరుచూ పోలీసు సూపరింటెండెంటుకు టెలిగ్రామ్ సంపినా, ఇంతవరకు ఎట్టి దర్యాప్తు తీసుకోలేదు. ఆ లారీ యిప్పటికీ గంది తవిటినాయుడు స్వాధీనంలోనే వున్నది.

పరుసుల రవాణాకు రక్షణ కల్పించడంలో పోలీసులు విఫల మవుతున్నందుకు తీవ్ర నిరసనను పాలూరు తాలూకా కమ్యూనిస్టు సమితి తెలియజేసింది. ఈ అక్రమ వసూళ్ళను వెంటనే అరికట్టవలసిందిగా అధికారులను కోరింది. (పి. పి.)

సహకార బ్యాంకింగ్ పరిశ్రమ క్రమబద్ధం చేసేందుకు బిల్లు

లోక్‌సభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిసెంబరు 17

కొన్ని సహకార సంస్థలు నిర్వహించే బ్యాంకింగ్ పరిశ్రమను క్రమబద్ధం చేయడానికి ఆర్థిక మంత్రి టి. టి. కృష్ణమాచారి నేడు లోక్ సభలో ఒక బిల్లును ప్రవేశ పెట్టారు.

దీనికిగాను 1934 రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా చట్టం 1949 బ్యాంకింగ్ కంపెనీల చట్టాన్నివవరించడానికి ఈ బిల్లు ఉద్దేశించింది.

ఈ బిల్లును ప్రవేశ పెట్టడంలో ప్రభుత్వ లక్ష్యం గురించి శ్రీ టి. టి. కె. నోట్లో ఒక ప్రకటన చేశారు.

బంగారం కంట్రోలు ఆర్డరుకు నిరసన

తూర్పుగోదావరిజిల్లా బంగారు వర్తకుల హర్తాళ్

రాజమండ్రి, డిసెంబరు 18

ప్రభుత్వ బంగారం కంట్రోలు ఆర్డరులోని రూల్సుకు నిరసనగా నేడిక్కడ బంగారు వర్తకులు పూర్తి హర్తాళ్ జరిపారు.

ఇక్కడ సుమారు 50 బంగారం దుకాణాలు కలవు. అఖిలభారత మర్చంట్స్ అసోసియేషన్ పిలుపునందుకొని వీరు హర్తాళ్ జరిపారు.

తూర్పు గోదావరిజిల్లాలోని బంగారువర్తకులందరు, ఈ రోజున జరిగే హర్తాళ్‌లో పూర్తిగా పాల్గొనగలరని స్థానిక సంఘం కార్యదర్శి తెలిపారు.

న్యూఢిల్లీలో

బంగారం కంట్రోలు ఆర్డరుకు వ్యతిరేకంగా తమ నిరసనను తెలియజేయుటకు, ఢిల్లీలోని బంగారం నగల వ్యాపారులు, బంగారంతో వ్యాపారం జేసే ఇంకా తదితర వర్తకులు, తమ దుకాణాలను మూసివేసి నేడు హర్తాళ్ జరిపారు.

అఖిలభారత మర్చంట్ అసోసియేషన్ విజ్ఞప్తిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నేడు బంగారు వర్తకులు హర్తాళ్ జరుపుతున్నారు.

కోయంబత్తూర్‌లో బంగారం వర్తకుల హర్తాళ్

కోయంబత్తూరు, డిసెంబరు 18

బంగారం కంట్రోలు ఆర్డరుకు నిరసనగా నేడిక్కడగల సుమారు వంద బంగారం నగల వ్యాపారులు తమ దుకాణాలకు మూసివేసి హర్తాళ్ జరిపారు.

ప్రభుత్వ బంగారం కంట్రోలు ఆర్డరుకు తమ తీవ్ర నిరసన తెలియచేస్తూ వీరు శీఘ్ర ఆర్థికశాఖ మంత్రికి టెలిగ్రాములు పంపించారు.

పశ్చిమ దేశాలకు సహాయానికి బర్మా అభ్యర్థన

జార్జిటౌన్, డిసెంబరు 18

బ్రిటిష్ వస్త్రాగారం పరిధిగా చెడిపోగన్ స్థానంలో బ్రిటిష్ గయానాలో అధికారం చేపట్టిన పాల్గొనగల్గిన స్థానిక సంఘం కార్యదర్శి తెలిపారు.

న్యూఢిల్లీలో

బంగారం కంట్రోలు ఆర్డరుకు వ్యతిరేకంగా తమ నిరసనను తెలియజేయుటకు, ఢిల్లీలోని బంగారం నగల వ్యాపారులు, బంగారంతో వ్యాపారం జేసే ఇంకా తదితర వర్తకులు, తమ దుకాణాలను మూసివేసి నేడు హర్తాళ్ జరిపారు.

అఖిలభారత మర్చంట్ అసోసియేషన్ విజ్ఞప్తిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నేడు బంగారు వర్తకులు హర్తాళ్ జరుపుతున్నారు.

"అణ్వస్త్రాలకుంపటి"

యూరప్ ఖండంలోని అమెరికా అణ్వాయుధ నిల్వల వివరాలు

పారిస్, డిసెంబరు 17

అమెరికా యూరప్‌ఖండాన్ని ఏవిధంగా అణ్వస్త్రాలు నింపటానికి తయారుచేసిందో ఉత్తర అట్లాంటిక్ కూటమి రహస్య సమావేశంలో అమెరికా రక్షణమంత్రి మెక్‌నమారా వెల్లడించిన తాజాగా వివరాలనుబట్టి తెలుస్తున్నది:

(1) 801 అంతర్ఖండాంతర రాకెట్ అయుధాలు, (2) 800 పోలారిస్ మిస్సైలు, (3) అనేక వందల అంతర్ఖండాంతరయాన కాంబర్లు యూరప్ ఖండంలో అమెరికా ఉంచింది.

అణ్వాయుధాలు సంధిస్తే, అమెరికా, రష్యా జనాభాలో ఇటూ అటూ పదేసి కోట్ల జనం చొప్పున నిహతులు కాగలరని మెక్‌నమారా అన్నారు.

ఉమ్మడి అణు బలంపై 'నాటో'లో విభేదాలు

నిర్ణయం వాయిదా వేస్తూ విదేశాంగ మంత్రుల సభ ప్రకటన

పారిస్, డిసెంబరు 17

అణ్వస్త్రాల విస్తరణను నివారించాలన్న సంకల్పంతో తాము పున్నట్టు తెలుపుతూ ఉత్తర అట్లాంటిక్ కూటమి విదేశాంగ మంత్రులు నేడిక్కడ ఒక సంయుక్త ప్రకటన జారీ చేశారు.

అట్లాంటిక్ కూటమిలోని 15 రాజ్యాల విదేశాంగ మంత్రులు ఇక్కడ మూడురోజులపాటు దర్శించి జరిపిన అనంతరం జారీచేసిన అధికార ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

నిరాయుధీకరణ రంగంలో ఒప్పందాలను సాధించడానికి గట్టి ప్రయత్నాలను ఇకముందు కూడా కొనసాగించాలని నిర్ణయించుకున్నాం.

అణ్వస్త్ర విస్తరణను నివారించడం ఇదుకు ఎంతో అవసరం.

అమెరికా సూచించిన ఉమ్మడి అణ్వస్త్ర బలం పథకం గురించి, బ్రిటన్ సూచించిన మరింత సమగ్రమైన అట్లాంటిక్ అణ్వస్త్ర బలం పథకం గురించి చర్చించినట్లు ఆ ప్రకటనలో వెల్లడించారు.

[బ్రిటన్ సూచించిన అట్లాంటిక్ అణ్వస్త్ర బలం పథకం పేరొక చోట ప్రకటిస్తున్నాం - సం.]

ఈ రెండు పథకాలపైన చర్చలు ఇంకా ఒక కొలిక్కి రాలేదు. వాటిపై ఉత్తరోత్తరా చర్చలు జరుగుతాయి.

ఉమ్మడి అణ్వస్త్రబలం విషయంలో ఫ్రాన్స్ తీవ్ర ప్రాతిపత్యాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తున్నది.

అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ నేడిక్కడ నుంచి వాషింగ్టన్ బయలుదేరి వెళ్లారు.

బ్రిటన్ వైఖరి

లండన్, డిసెంబరు 17

బ్రిటిష్ రక్షణమంత్రి డెనిస్ హీలీ "అణ్వస్త్ర కవచం" పై తన ప్రభుత్వ విధానాన్ని నేడు కామన్సు సభలో వివరించారు.

చైనా అణ్వస్త్ర రాజ్యంగా తయారు కావడంతో ఆసియా రాజ్యాలు సంకటావస్థలో పడిపోతున్నాయని ఆయన తన ప్రభుత్వరక్షణ విధానంపై మాట్లాడుతూ పేర్కొన్నారు.

ఆసియా రాజ్యాలు సొంతంగా అణ్వస్త్రాలను తయారు చేసుకోవచ్చునని కొందరు భావిస్తున్నారు. అలాగే ఆసియాలో అణ్వాయుధ పోటీ ప్రారంభమైతే కనీవినీ ఎరుగని మహాప్రళయం మానవ జాతికి దాపురించగలదని డెనిస్ హీలీ హెచ్చరించారు.

చైనా ప్రమాదానికి లోనవుతున్న ఆసియా రాజ్యాలు ఈ పరిస్థితులలో ఏమి చేయాలి? చైనా అణ్వస్త్రం తయారీతో తమ దేశాల రక్షణలో ఏర్పడిన లొసుగును పూడ్చుకోవడానికి ఆ దేశాలు ఏమి చేయాలి? అని బ్రిటిష్ రక్షణమంత్రి ప్రశ్నించి, కానీ ఇలా సమాధానం మిచ్చారు.

అణ్వస్త్రరహిత రాజ్యాలకు అణుదాడి ప్రమాదంనుంచి రక్షణహామీ కల్పించాలి. సోవియట్ యూనియన్‌తో ఉత్తరోత్తరా జరిపే సంప్రదింపులలో ఈ సమస్యపై అధికతర ప్రాధాన్యమిస్తాను. ఇలాంటిహామీ యివ్వడానికి సోవియట్ యూనియన్ అంగీకరించకపోతే పశ్చిమరాజ్యాలు తమంతట తామాగా ఆసియా రాజ్యాలకు అలాంటి హామీయిచ్చే విషయం ఆలోచించవలసి వస్తుంది.

అలీనవిధానాన్ని అనుసరిస్తున్న అణ్వస్త్ర రహిత దేశాలకు ఈ విషయం చాలా ముఖ్యమైనదని ఆయన అన్నారు.

బర్మా ప్రభుత్వ అల్పాయువు

జార్జిటౌన్, డిసెంబరు 18

బ్రిటిష్‌గయానాలో ఇప్పుడేర్పడిన బర్మా 'పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్' పార్టీ మిశ్రమ ప్రభుత్వం అవసరాలకు విరుద్ధమని, మాజీ ప్రధాని చెడీ జగన్ పార్టీ అయిన 'పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ అధికారి ఒకరు తెలిపారు.

ప్రస్తుత మిశ్రమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమపార్టీ జరపదలచుకున్న మహోద్యమంలో చెడీ జగన్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించినవారిపై ఆర్థిక బహిష్కరణలు బాగుగా ఉంటాయని కూడా ఆయన తెలిపారు.

సోవియటు విలేకరులు రాకకు మలావి ప్రభుత్వ వ్యతిరేకత

బ్లాంటైర్, డిసెంబరు 1

కీన్యా రాజధాని నైరోబి నుండి మలావి రాజధాని బ్లాంటైర్ రాదలచిన ముగ్గురు సోవియట్ పత్రికా విలేకరులకు మలావి ప్రభుత్వం ప్రవేశ అనుమతిని నిరాకరించింది. వారిని కీన్యాకు తిప్పి పంపింది.

పొరుగున ఉన్న మొజాంబిక్‌లోని పోర్టో నగరాన్ని కూడా ఈ విలేకరులు చూడదలిచారు. కాని, అక్కడి పోర్చుగీసు వలస అధికారులు అనుమతి నిరాకరించారు. ఈముగ్గురూ సోవియట్ వార్తా సంస్థ 'టాస్', సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'ప్రావ్దా' విలేకరులు.

పోలీసులకుమద్రాసు ఐ. జి. సలహా

మద్రాసు, డిసెంబరు 17

కాల్పులకు పూనుకోవడం పాల్పడ్డ సందర్భంతప్పించుకోవలసిందిగా పోలీసులు కందరికీ నొక్కి చెప్పాలని మద్రాసు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ అడుల్, రాష్ట్రంలోని పోలీసు అధికారులందరికీ ఒక సర్క్యులర్ పంపారు.

పెండరు నోటీసు

గ్రామ పంచాయతీ కార్యాలయం ఈపూరుపాలెం

Roc No. 277/64 తేది 17-12-64

గుంటూరుజిల్లా, బాపట్ల తాలూకా, ఈపూరుపాలెం గ్రామపంచాయతీ యేరియాలో ఈ దిగువ పదహారించిన షెడ్యూలులోని పనులకుగాను 28-12.64 వ తేదీ మధ్యాహ్నము 2-30 గంటలవరకు సీలుచేసిన పెండర్లు తీసికింది సంతకంచేయబడినవి. వారిచే అధికారము పొందినవారిచేగాని అందుకొనబడును. దిపాజిట్లులేని పెండర్లు అంగీకరించబడవు. మరియు నిర్ణీతకాలము దాటివచ్చిన పెండర్లు పరిశీలించబడవు. పెండర్లు అదేరోజు పాయంత్రము 3 గంటలకు హాజరయిన పెండరుదార్ల సమక్షములో తెరవబడును. పెండరు పరతులు, ఎస్టిమేటు వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వరుస నెం.	పని వివరం	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు మొత్తం	పని పూర్తిచేయు వలసిన కాలము
		రూ.	రూ.	
1.	ఈపూరుపాలెం పంచాయతీ కార్యాలయ భవనము కట్టడ పునర్నిర్మాణము	20,000/-	1000/-	రెండుమాసములు
2.	ఈపూరుపాలెం పంచాయతీ మార్కెట్టు మరమ్మత్తు కట్టడ నిర్మాణము	15,400/-	770/-	రెండుమాసములు

ఎ. అనంతకృష్ణశర్మ, బి.కాం.బి.ఇ.డి
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
గ్రామ పంచాయతీ, ఈపూరుపాలెం. 17-12-64.

మ్యాన్స్‌ఫీల్డ్
కండ బలంగల ట్రెక్

అధిక బలిష్టం అధిక భద్రత అదికమైళ్ల నడక కోసం
మ్యాన్స్‌ఫీల్డ్ ట్రక్ టైర్లు (మల్టి మైలర్ లేక హైబార్) కొనండి
MRF
మ్యాన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ యు. ఎస్. ఎ. వారి సహకారంతో మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ చేత నిర్మింపబడినవి.
60 సంవత్సరములు టైర్ నిర్మాణ అనుభవం గల కంపెనీ

CURRENT IMPORTANT

LENIN'S PRINCIPLES AND STANDARDS OF PARTY LIFE: L. Slepov

This is a profound study of the principles and standards of the proletarian party as laid down by the great leader, teacher and founder of the world's first Socialist State and is of special significance in today's conditions.

Rs. 0-20

MARXISM - LENINISM: INTERNATIONAL TEACHING FOR COMMUNISTS IN ALL COUNTRIES:

This Novosti Press Agency publication is a collection of three articles from the PRAVDA: "Solidarity in the Communist Movement rests on Ideological Unity", "What Chinese leaders are trying to impose upon Communist Movement under the Guise of Marxism - Leninism", and, "Political Purpose of the Chinese Leadership's Theoretical Concepts". *Postage extra* Rs. 0-10

Obtain from your Book Seller or from:

Visalaandhra Publishing House,
Visalaandhra Buildings, VIJAYAWADA-4.
Visalaandhra Book House,
Sultan Bazar, HYDERABAD.

ADMARK-6

కాలేజీ సభ్యుల సమావేశం

ఉద్యమానికి చురుకైదురు

కరాచీ, డిసెంబరు 1

జనవరి 2 వ తేదీన జరిగే పాకిస్తాన్ అధ్యక్ష ఎన్నికల సందర్భంలో విన్న నిక్కడ ఏర్పాటు చేయబడిన ఎలక్టొరల్ కాలేజీ ప్రతినిధుల సమావేశంలో ప్రస్తుత పాకిస్తాన్ అధ్యక్షుడైన అయూబ్‌ఖాన్‌ని సభ్యులు అవమానం, ఎగతాళిజేశారు.

కరాచీనుండి, లాయిల్లా జిల్లానుండి ప్రతి సమావేశ తరపున ఎన్నికైన 3 వేల మందికి పైగా అత్యధిక మెజారిటీ సభ్యులు మిస్. ఫాతిమా జిన్నా సమావేశానికి వస్తున్న సందర్భంలో కైకైధ్వానాలు చేశారు. అమె ప్రసంగిస్తూ వున్న సందర్భంలో అనేకసార్లు సభ్యులు హర్షధ్వానాలు జేశారు.

అయూబ్‌ఖాన్ సమావేశంలో ప్రసంగిస్తూ వున్నంతసేపు సభ్యులు నినాదాలుచేస్తూ, అతని ప్రసంగానికి అనేకమార్లు అంతరాయం కల్పించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన అక్షిన్ అహ్మద్ ఇక్బాల్, గట్టిగా చేయవద్దని సభ్యులకు అనేకమార్లు విజ్ఞప్తి చేయవలసి వచ్చింది.

ఒకానొక సమయంలో సమావేశంలో సభ్యులు వినాదాలతో గట్టిగా అరిస్తే అరిస్తు చేయవలసి వస్తుందని అక్షిన్ అహ్మద్ ఇక్బాల్, సభ్యులకు అనేకమార్లు విజ్ఞప్తి చేయవలసి వచ్చింది.

ఒకానొక సమయంలో సమావేశంలో సభ్యులు వినాదాలతో గట్టిగా అరిస్తే అరిస్తు చేయవలసి వస్తుందని అక్షిన్ అహ్మద్ ఇక్బాల్ సభ్యులను హెచ్చరించారు.

సంయుక్తంగా ఏర్పాడిన ఐదు ప్రతిపక్షాలలో మూడు ప్రతిపక్షాలు పాకిస్తాన్‌కు విదేయతకలిగినటువంటివి కావని అయూబ్‌ఖాన్ తన ప్రసంగంలో పేర్కొన్నప్పుడు అసలుగొడవ ప్రారంభమైంది.

సమ్మె జేస్తున్న విద్యార్థులు సమావేశంజరుగుతున్న భవనంవద్ద ఎట్టి ప్రదర్శనలు జేయకుండా భవనానికి పోయే అన్ని మార్గాలవద్ద కట్టుదిట్టంగా పోలీసు కావలా ఏర్పాటు జేశారు.

అయూబ్‌ఖాన్ ప్రజాస్వామ్యం ఏక వ్యక్తి ప్రజాస్వామ్యమని, దేశంలో లాతీలతో స్థిరత్వాన్ని ఆయన చేకూర్చలేరని, మిస్ ఫాతిమా జిన్నా తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ఒకానొక సందర్భంలో అక్షిన్ అహ్మద్ ఇక్బాల్ జోక్యం కల్పించుకొని క్రమశిక్షణను పాటించవలసిందిగా సభ్యులను కోరారు.

అందుమీదట ఫాతిమాజిన్నా సభ్యులను వినాదాలు చేయవద్దని మీరు కోరదలచారా అని వారిని అడిగారు.

గుడివాడలో లారీ డ్రైవర్‌కు రిమాండ్

గుడివాడ, డిసెంబరు. 18

ఒక యువతిని బలాత్కారముగా మానభంగం చేయ యత్నించాడన్న ఆరోపణపై పొట్లూరి సూర్యనారాయణ అనే ఒక లారీ డ్రైవర్‌ను ఈ నెల 19 వ తేదీన పోలీసు వారు రిమాండ్ చేశారు.

అహ్మదాబాద్‌లో తిండిదొంగలపై దాడులు

వరుసగా మూడోరోజు కొనసాగింపు

అహ్మదాబాద్, డిసెంబరు 17

అహ్మదాబాద్ నగరంలో ఈ వేళ కూడా పోలీసులు ఆహార ధాన్యాల అంగళ్ళపైనీ, గోదాములపైనీ దాడులు జరిపారు. ఈ దాడులు ఇప్పటికి మూడు రోజులుగా సాగుతున్నాయి. నేటి సోదాల్లో పోలీసులు అయిదువేల బండల కిలోల తిండి గింజలను స్వాధీనం చేసుకున్నారు.

దీనితో గత మూడు రోజుల్లోనూ మొత్తం కొమ్మిదివేల కిలోల ఆహారధాన్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తిండి దొంగలపై దాడులు ఇంకా కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈవేళ పందొమ్మిది మంది వర్తకులను అరెస్టు చేశారు.

ద. వియత్నామ్‌లో బౌద్ధుల ఆందోళన

సైగాన్, డిసెంబర్ 17

ట్రాన్‌హాన్ హోంగ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బౌద్ధ సన్యాసులూ, సన్యాసినులు 24 గంటలపాటు జరిపిన నిరాహార ద